RNI : TGMUL/25/A1386

# తొలి అక్షరం

మా అక్షరమే - మీ అయుధంగా...

చైర్మన్& చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

www.tholiaksharam.com

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 02 సంచిక - 243 పేజీలు - 08 శనివారం 26 జులై 2025

## మోడీని రేవంత్ రెడ్డి అవమానించారు: రామచందర్ రావు



**తొలి అక్షరం/హైదరాబాద్,జులై 25:** గవర్నర్ దత్తాత్రేయ మీద రేవంత్ రెడ్డికి ప్రేమ ఉండడం సంతోషం అని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు తెలిపారు. మంత్రి పొన్నం ప్రభాకర్, టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ పై తనకూ ప్రేమ ఉంది అని అన్నారు. రామచందర్ రావు మీడియాతో మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి ను సిఎంగా తొలగించి పొన్నం లేదా మహేష్ గౌడ్ ను సిఎంచేయాలి అని కోరారు. నరేంద్ర మోడీ బిసి కాదని రేవంత్ రెడ్డి అవమానించారని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ కన్వర్టడ్ అని రేవంత్ రెడ్డి కొత్త పదం సృష్టించారని రామచందర్ రావు ఎద్దేవ చేశారు.

# జనగణన లెక్కల తర్వాతే డీలిమిటేషన్..!

## ఏపీ, తెలంగాణ డీలిమిటేషన్ పిటిషన్‌ను కొట్టివేసిన సుప్రీంకోర్టు

- రెండు తెలుగు రాష్ట్రాల్లో డీలిమిటేషన్‌పై పురుషోత్తం రెడ్డి దాఖలు చేసిన పిటిషన్ కొట్టివేత
- ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టంలోని సెక్షన్ 26 ప్రకారం నియోజకవర్గాల పెంపు ప్రతిపాదనకు ఆదేశాలు ఇవ్వాలని 2022లో పిటిషన్ దాఖలు
- ఈ పిటిషన్‌పై జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ కోటేశ్వర్ సింగ్‌తో కూడిన ధర్మాసనం విచారణ
- జనగణన లెక్కల తర్వాతే డీలిమిటేషన్ నిర్వహిస్తామని చట్టంలో స్పష్టంగా ఉందని వ్యాఖ్య







**తొలి అక్షరం/న్యూఢిల్లీ, జూలై 25 :** ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో నియోజకవర్గాల పునర్విభజనపై దాఖలైన పిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టివేసింది. దీనిని ఆమోదించ లేమని, దీనివల్ల ఇతరరాష్ట్రాల్లో సమస్యలు వస్తాయని సుప్రీం ధర్మాసనం పేర్కొంది. 2026లో మొదటి జనగణన తర్వాత మాత్రమే డీలిమిటేషన్ నిర్వహిస్తామని చట్టంలో స్పష్టంగా చెప్పారని పేర్కొంది. ఇలాంటి వ్యాజ్యాన్ని అనుమతించడం వల్ల ఇతర రాష్ట్రాల్లో కూడా నియోజకవర్గాల పునర్విభజన చేపట్టాలన్న వ్యాజ్యాలు వరదల్లా వస్తాయని, గేట్లు తెరిచినట్లు అవుతుందని ధర్మాసనం అభిప్రాయపడింది. తెలంగాణ, ఆంధప్రదేశ్ లలో అసెంబ్లీ సీట్లు- పెంచేందుకు నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియ నిర్వహించేలా కేంద్రప్రభుత్వాన్ని ఆదేశించాలని దాఖలైన పిటిషన్ ను సుప్రీంకోర్టు శుక్రవారంనాడు తిరస్కరించింది. మిగతాది 2లో...

## కర్నూలు జిల్లాలో డ్రోన్ నుంచి క్షిపణి పరీక్ష..

- ◆ట్వీట్ చేసిన రాజ్‌నాథ్ సింగ్
- ◆కర్నూలులోని ఎన్ఓఏఆర్‌లో ప్రతిష్ఠాత్మక పరీక్ష
- ◆డీఆర్డీవో, క్షిపణి అభివృద్ధి భాగస్వాములను అభినందించిన రాజ్‌నాథ్ సింగ్
- ◆'ఎక్స్' వేదికగా ఫొటోను పంచుకున్న కేంద్ర మంత్రి

**తొలి అక్షరం/కర్నూలు,జూలై 25 :** డ్రోన్ నుండి క్షిపణి ప్రయోగాన్ని విజయవంతంగా పరీక్షించినట్లు కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ తెలిపారు. ఈ పరీక్ష ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూలు జిల్లాలో గల నేషనల్ ఓపెన్ ఏరియా రేంజి (ఎన్ఓఏఆర్)లో జరిగింది. ఈ ప్రయోగానికి సంబంధించిన ఫొటోను ఆయన 'ఎక్స్' వేదికగా పంచుకున్నారు. డీఆర్డీఓ, ఈ క్షిపణి అభివృద్ధి మరియు తయారీలో భాగస్వాములైన ఎంఎస్ఎంఈలు, స్టార్టప్స్‌లను రాజ్‌నాథ్ సింగ్ అభినందించారు మిగతాది 2లో...



## మూడేళ్లలో రూ.295 కోట్ల ఖర్చు

- మోదీ విదేశీ పర్యటనలు..
- ఒక్క ఫ్రాన్స్ పర్యటనకే రూ.25 కోట్లు
- ఇటీవలి ఐదు దేశాల పర్యటనకు రూ.67 కోట్లు
- రాజ్యసభలో విదేశాంగ శాఖ వెల్లడి



2లో

## అక్రమ మైనింగ్ కేసులో శ్రీలక్ష్మికి చుక్కెదురు


రివిజన్ పిటిషన్‌ను కొట్టేసిన తెలంగాణ హైకోర్టు



**తొలి అక్షరం/హైదరాబాద్, జూలై 25 :** ఓబుళాపురం అక్రమ మైనింగ్ కేసులో ఐఏఎస్ అధికారి శ్రీలక్ష్మికి తెలంగాణ హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. తనను నిర్దోషిగా ప్రకటించాలంటూ ఆమె ఉన్నత న్యాయస్థానంలో రివిజన్ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ జరిపిన ధర్మాసనం ఆమె పిటిషన్‌ను కొట్టివేసింది. ఓఎంసీ కేసులో శ్రీలక్ష్మిని న్యాయస్థానం ఇప్పటికే నిందితురాలిగా తేల్చింది. మిగతాది 2లో...

# 'బంగారు కుటుంబాల'ను దత్తత తీసుకుంటా

- చంద్రబాబు నాయుడు కీలక నిర్ణయం..
- పేదరికంపై చేస్తున్న పోరులో తన కుటుంబ సభ్యులు భాగస్వాములు అవుతారన్న చంద్రబాబు
- ఎన్నారైలు, పారిశ్రామికవేత్తలు బంగారు కుటుంబాలను దత్తత తీసుకోవాలన్న ముఖ్యమంత్రి




**తొలి అక్షరం/అమరావతి,జూలై 25 :** ఆంధ్రప్రదేశ్‌లో పేదరిక నిర్మూలనలో భాగంగా తాను కొన్ని బంగారు కుటుంబాలను దత్తత తీసుకుంటానని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెల్లడించారు. పేదరికంపై చేస్తున్న పోరులో తనతో పాటు తన కుటుంబ సభ్యులు భాగస్వాములు అవుతారని ఆయన తెలిపారు. సచివాలయంలో జీరో పావర్టీ – పీ4పై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, పీ4 కార్యక్రమం ప్రజా ఉద్యమంలా సాగుతోందని ఆయన అన్నారు. పేద కుటుంబాల సాధికారతే కూటమి ప్రభుత్వం లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. పీ4లో కార్పొరేట్ సంస్థలు కలిసి వచ్చేలా చూడటంతో పాటు సమన్వయం చేసుకోవాల్సిన బాధ్యత జిల్లా కలెక్టర్లదే అని ఆయన అన్నారు.

మిగతాది 2లో...

## ఐదోరోజూ సాగని పార్లమెంట్

- ఉభయ సభల్లో విపక్షాల నిరసన
- సోమవారానికి వాయిదా పడ్డ ఉభయసభలు



2లో

## మొదటి దశ మూడేళ్లలో పూర్తి

- విజయవాడ, విశాఖపట్నం మెట్రో ప్రాజెక్టులపై మంత్రి నారాయణ కీలక ప్రకటన
- మొదటి దశ పనులను మూడేళ్లలో పూర్తి చేస్తామని వెల్లడి
- విజయవాడ మెట్రోకు రెండు రోజుల్లో టెండర్లు పిలుస్తామన్న మంత్రి
- ఏపీ మెట్రో రైల్ కార్పొరేషన్, సిస్ట్రా, టిప్సా కన్సల్టెన్సీలతో అవగాహన ఒప్పందం

**తొలి అక్షరం/విజయవాడ జూలై 25 :** విశాఖపట్నం, విజయవాడ మెట్రో మొదటి దశ పనులను మూడేళ్లలో పూర్తి చేస్తామని మంత్రి నారాయణ పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఈ రెండు ముఖ్య నగరాల మెట్రో ప్రాజెక్టులకు నిధుల కేటాయింపునకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది.

మిగతాది 2లో...



## బిసి రిజర్వేషన్లు తప్పుల తడక

- కేవలం ముస్లింలకు మాత్రమే లబ్ధి
- ఎంఐఎంకు లబ్ధి చేకూరేలా రిజర్వేషన్లు
- బిసిని ప్రధానిని చేసిన ఘనత బిజెపిది
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

**తొలి అక్షరం/హైదరాబాద్, జూలై 25 :** రాష్ట్ర ప్రభుత్వం తీసుకొస్తున్న రిజర్వేషన్లతో నిజమైన బిసిలు నష్టపోతారని బిజెపి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. బిసిలకు రిజర్వేషన్ పేరుతో ముస్లింలకు రిజర్వేషన్ కల్పిస్తున్నారని అన్నారు. నాంపల్లిలో పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ..10 శాతం ఈబిసి రిజర్వేషన్లను ముస్లింలు కూడా పొందుతున్నారని తెలియజేశారు

మిగతాది 2లో...



## తెలంగాణ కేబినేట్ భేటీ వాయిదా

28న జరపాలని సిఎం నిర్ణయం



2లో

## ‘బంగారు కుటుంబాల’ను దత్తత తీసుకుంటా

(మొదటి పేజీ తరువాయి)

గ్రామాన్ని యూనిట్‌గా తీసుకుని ఆ ప్రాంతానికి చెందిన ఎన్‌ఆర్‌ఐలు, పారిశ్రామికవేత్తలు స్థానిక బంగారు కుటుంబాలను దత్తత తీసుకునేలా చూడాలని సూచించారు. ఆగస్టు 15 నాటికి 15 లక్షల బంగారు కుటుంబాలను మార్గదర్శులు దత్తత తీసుకునేలా చూడాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఇప్పటి వరకు 5,74,811 బంగారు కుటుంబాలను దత్తత తీసుకోగా, 57,503 మంది మార్గదర్శులుగా నమోదు చేసుకున్నారని అధికారులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. లక్ష్యం నెరవేరడానికి మరో రెండు లక్షల మంది మార్గదర్శులు అవసరమని తెలిపారు. పల్నాడు జిల్లా నుంచి అత్యధికంగా బంగారు కుటుంబాల దత్తత జరిగిందని, విశాఖపట్నం చివరలో ఉందని అధికారులు వివరించారు. దత్తత తీసుకున్న కుటుంబాలకు ఆటోమేటెడ్ సందేశం రూపంలో సమాచారాన్ని ఎప్పటికప్పుడు అందిస్తున్నట్లు అధికారులు వెల్లడించారు.

## అక్రమ మైనింగ్ కేసులో శ్రీలక్ష్మికి చుక్కెదురు

(మొదటి పేజీ తరువాయి)

కోర్టు తీర్పుతో ఆమె పాత్రపై సీబీఐ విచారణ జరపనుంది. ఓబుళాపురం మైనింగ్ కేసులో వై.శ్రీలక్ష్మి దాఖలు చేసిన డిశ్చార్జి పిటిషన్‌ను 2022 అక్టోబరులో సీబీఐ కోర్టు కొట్టేసింది. దీన్ని సవాలు చేస్తూ ఆమె తెలంగాణ హైకోర్టులో రివిజన్ పిటిషన్ దాఖలుచేశారు. ఉమ్మడి ఎపిలో 2006లో శ్రీలక్ష్మి పరిశ్రమల శాఖ కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించిన తరువాతే ఓఎంసీ మైనింగ్ లీజ్ వ్యవహారం ముందుకు సాగిందని సీబీఐ తరఫు న్యాయవాది హైకోర్టులో వాదించారు. ఓఎంసీ లీజులు కట్టబెట్టడానికి అమె అన్ని రకాలుగా అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని సీబీఐ తెలిపింది. ఈ కేసులో ఆరో నిందితురాలైన శ్రీలక్ష్మి.. వాస్తవాలను తొక్కిపెట్టి మరోసారి ఇక్కడ పిటిషన్ దాఖలు చేశారంటూ తెలంగాణ హైకోర్టుకు సీబీఐ నివేదించింది. గతంలో దీనిపై విచారించిన ఉన్నత న్యాయస్థానం.. శ్రీలక్ష్మి పిటిషన్‌ను అనుమతించింది. ఆమెను కేసు నుంచి తప్పిస్తూ తీర్పు వెలువరించింది. దీంతో సీబీఐ సుప్రీంకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. దీనిపై విచారణ జరిపిన అత్యున్నత న్యాయస్థానం.. సీబీఐ వాదన వినకుండా ఉత్తర్వులు జారీచేయడం సరికాదని అభిప్రాయపడింది. ఇరుపక్షాల వాదనలను పరిగణనలోకి తీసుకుని తాజాగా విచారణ చేపట్టాలంటూ ఈ పిటిషన్‌ను తిరిగి హైకోర్టుకు పంపింది. దీన్ని మూడు నెలల్లో తేల్చాలని ఆదేశించింది. గతంలో ఇదే కేసులో ఆమె పిటిషన్లను ఈ హైకోర్టు కొట్టేసిందని తెలిపింది. ఈ విషయాన్ని ప్రస్తుత రివిజన్ పిటిషన్‌లో ప్రస్తావించకుండా మరోసారి పిటిషన్ దాఖలు చేశారంది. ఓఎంసీకి లీజుల మంజూరులో అధికార దుర్వినియోగానికి పాల్పడినట్లు- స్పష్టమైన ఆధారాలున్నాయని, కింది కోర్టులో విచారణను ఎదుర్కోవాల్సిందేనని తెలిపింది. సీబీఐ వాదనలను పరిగణలోకి తీసుకున్న హైకోర్టు శ్రీలక్ష్మి పిటిషన్‌ను తోసిపుచ్చింది.

## కర్నూలు జిల్లాలో డ్రోన్ నుంచి క్షిపణి పరీక్ష..

(మొదటి పేజీ తరువాయి)

సంక్లిష్టమైన సాంకేతికతను అర్థం చేసుకోవడంతో పాటు ఉత్పత్తి చేయగల సామర్థ్యం భారతదేశానికి ఉందని ఈ పరీక్ష నిరూపించిందని ఆయన పేర్కొన్నారు. దేశీయంగా అభివృద్ధి చేసిన ఈ క్షిపణిని యూఏవీ లాంచ్‌డ్ ప్రెసిషన్ గైడెడ్ మిసైల్ (యూఎల్‌పీజీఎం)-వీ3గా వ్యవహరిస్తున్నారు. అయితే, దీని సాంకేతిక వివరాలను వెల్లడించలేదు. గతంలో డీఆర్డీవో పత్రాలు, బహిరంగ సమాచారం ప్రకారం గతంలో పరీక్షించిన యూఎల్‌పీజీఎం-వీ2 వేదికపైనే దీనిని అభివృద్ధి చేశారు. కర్నూలు జిల్లా ఓర్వకల్లు మండలం పాలకొలను సమీపంలోని డీఆర్డీవోకు చెందిన ఎన్‌ఓఏఆర్ పరీక్ష కేంద్రాన్ని దీని కోసం ఎంచుకున్నారు. గతంలో కూడా ఇక్కడ డైరెక్టెడ్ ఎనర్జీ వెపన్స్ వ్యవస్థను పరీక్షించేందుకు ఇదే వేదికను ఉపయోగించారు. ఈ ఆయుధం ఫిక్స్‌డ్‌వింగ్ మానవరహిత విమానాలను కూల్చివేయడానికి ఉపయోగిస్తారు.

## మూడేళ్లలో రూ.295 కోట్ల ఖర్చు

### మోదీ విదేశీ పర్యటనలు..

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విదేశీ పర్యటనలకు సంబంధించి గత మూడేళ్లలో రూ.295 కోట్లు ఖర్చయిందని కేంద్ర విదేశాంగ శాఖ తెలిపింది. ఈ మేరకు గురువారం రాజ్యసభలో తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ డెరెక్ ఒబ్రెయిన్ అడిగిన ప్రశ్నకు విదేశాంగ శాఖ సహాయ మంత్రి కీర్తి వర్ధన్ సింగ్ రాతపూర్వక సమాధానం ఇచ్చారు. ఇందులో మోదీ పర్యటనలకు సంబంధించి ఏ దేశానికి వెళ్లినపుడు ఎంత ఖర్చయిందనే వివరాలను ఆయన వెల్లడించారు. 2021 నుంచి 2024 మధ్య కాలంలో ప్రధాని మోదీ విదేశీ పర్యటనల కోసం ప్రభుత్వ ఖజానా నుంచి దాదాపు రూ.295 కోట్లు వెచ్చించినట్లు మంత్రి తెలిపారు. ఇందులో ఒక్క ఫ్రాన్స్ పర్యటన (2025) కే రూ.25 కోట్లు ఖర్చయిందని వివరించారు. 2023 జూన్ లో మోదీ అమెరికా పర్యటనకు రూ.22 కోట్లు ఖర్చయిందన్నారు. ఇటీవల మోదీ ఐదు దేశాలలో పర్యటించగా దీనికోసం రూ.67 కోట్లు ఖర్చయిందని తెలిపారు. ఈ ఏడాదిలో మోదీ మారిషస్, సైప్రస్, కెనడా, క్రొయేషియా, ఘనా, ట్రినిడాడ్ అండ్ టొబాగో, అర్జెంటీనా, బ్రెజిల్, నమీబియా దేశాలలో పర్యటించారు. అయితే, ఈ దేశాలకు సంబంధించిన ఖర్చులను మాత్రం మంత్రి వెల్లడించలేదు.

## మొదటి దశ మూడేళ్లలో పూర్తి

(మొదటి పేజీ తరువాయి)

దీంతో ఇందుకు సంబంధించిన ప్రక్రియ వేగవంతమైంది. మెట్రో ప్రాజెక్టు, పర్యవేక్షణ, సాంకేతిక సహకారంపై కన్సల్టెన్సీలతో శుక్రవారం అవగాహన ఒప్పందం కుదిరింది. మంత్రి సమక్షంలో ఏపీ మెట్రో రైల్ కార్పొరేషన్, సిస్టా, టిప్సా కన్సల్టెన్సీల ప్రతినిధులు అవగాహన ఒప్పందాలపై సంతకాలు చేశారు. మంత్రి నారాయణ మాట్లాడుతూ, విశాఖ మెట్రో ఫేజ్ 1లో భాగంగా 46.23 కిలోమీటర్లు పనులకు టెండర్లు పిలిచినట్లు చెప్పారు. ఫేజ్-2లో మరో 30 కిలోమీటర్లు ఉంటుందని తెలిపారు. విజయవాడ మెట్రో రైలుకు మరో రెండు రోజుల్లో టెండర్లు పిలుస్తామని వెల్లడించారు.

## తెలంగాణ కేబినేట్ భేటీ వాయిదా

### - 28న జరపాలని సిఎం నిర్ణయం

**తొలి అక్షరం/హైదరాబాద్, జూలై 25 :** తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గ సమావేశం వాయిదా పడింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన ఈ నెల 25వ తేదీ శుక్రవారం జరగాల్సిన కేబినెట్ భేటీ వాయిదా పడింది. ఐదుగురు మంత్రులు ఢిల్లీలో ఉండటంతో తాత్కాలికంగా నిలిపివేశారు. తాజా నిర్ణయం ప్రకారం, మంత్రివర్గ సమావేశాన్ని ఈ నెల 28వ తేదీన మధ్యాహ్నం 2 గంటలకు నిర్వహించాలని నిర్ణయించినట్లు- తెలుస్తోంది. మంత్రులు.. పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, వాకిటి శ్రీహరి.. ఢిల్లీలో జరుగుతున్న ఏఐసీసీ సమావేశంలో పాల్గొనేందుకు వెళ్లినట్లు- సమాచారం. ఈ సమావేశానికి సంబంధించి వారు కాంగ్రెస్ హైకమాండ్ సూచన మేరకు ఢిల్లీకి వెళ్లారు. ఇతర ఇద్దరు కీలక మంత్రులు.. డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కూడా ప్రస్తుతం ఢిల్లీలోనే ఉన్నారు. దీంతో శుక్రవారం సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన శుక్రవారం నిర్వహించాల్సిన రాష్ట్ర మంత్రిమండలి సమావేశం వాయిదా పడింది. దుగురు మంత్రులు దిల్లీలోనే ఉండటంతో క్యాబినెట్ సమావేశం వాయిదా వేయాలని సీఎం నిర్ణయించారు. ఈనెల 28న మధ్యాహ్నం 2 గంటలకు క్యాబినెట్ భేటీ- నిర్వహించాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు.

# ఐదోరోజూ సాగని పార్లమెంట్

### ఉభయ సభల్లో విపక్షాల నిరసన

### సోమవారానికి వాయిదా పడ్డ ఉభయసభలు

**తొలి అక్షరం/న్యూఢిల్లీ, జూలై 25 :** పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు వరుసగా ఐదవరోజు శుక్రవారం ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించకుండానే వాయిదా పడ్డాయి. దీంతో సభ సోమవారానికి వాయిదా పడ్డాయి. బీహార్ ప్రత్యేక ఓటర్ల జాబితా ఎస్ఐఆర్ పై ప్రతిపక్షాలు నిరసన చేపడుతుంటే..చర్చ జరిపేందుకు అనుమతిని ఇవ్వకుండా ప్రభుత్వం మొండిపట్టు పడుతోంది. లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా నలుగురు కన్నా ఎక్కువ సభ్యులు ఉన్న పార్టీల లోక్‌సభ ఫ్లోర్ లీడర్లతో సమావేశాలు నిర్వహించారు. సమావేశం తర్వాత, ఏకాభిప్రాయం కుదిరిందని అన్నారు. లోక్‌సభ ఆపరేషన్ సిందూర్ గురించి సోమవారం చర్చ జరపనున్నట్లు తెలిపారు. సభ ప్రారంభమైన వెంటనే, ప్రతిపక్ష సభ్యులు బీహార్‌లో ఎస్ఐఆర్ సవరణ అంశాన్ని లేవనెత్తడానికి యత్నించారు. వారిలో చాలా మంది నినాదాలు చేపట్టారు. స్పీకర్ ఓంబిర్లా సభ్యులకు ప్రశ్నోత్తరాల సమయాన్ని కొనసాగించేందుకు అనుమతించమని చెప్పారు. ప్రతిపక్షాలు సభలో నినాదాలు చేపట్టడంతో పాటు- ప్లకార్డులు ప్రదర్శించారు. దీంతో సభను మధ్యాహ్నం 2.00 గంటల వరకు వాయిదా వేశారు. ముందుగా సభ ప్రారంభమైన వెంటనే తమిళనాడు నుండి కొత్తగా ఎన్ని-కై-న కమల్‌హాసన్, రాజాతి, ఎస్.ఆర్.శివలింగం, పి.విల్సన్‌లు ప్రమాణస్వీకారం చేశారు. బీహార్ ఎస్ఐఆర్ సహా వివిధ అంశాలపై చర్చను డిమాండ్ చేస్తూ ప్రతిపక్షాలు ఇచ్చిన వాయిదా నోటీ-సులను డిప్యూటీ- చైర్మన్ హరివంశ్ రారు తిరస్కరించారు. ఇతర రాష్ట్రాల్లో బెంగాలీ వలసకార్మికులపై వివక్ష, భారత్ -యుకెల మధ్య టిఎస్ఎ ఒప్పందం వంటి వివిధ అంశాలపై చర్చ జరపాలని డిమాండ్ చేస్తూ రూల్ 267 కింద 28 నోటీ-సులిచ్చారు. మధ్యాహ్నం 12గంటల వరకు సభ వాయిదా పడింది. వాయిదా అనంతరం కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ ప్రశ్నోత్తరాల సమయంలో మాట్లాడటానికి యత్నించారు. కానీ ప్రతిపక్ష ఎంపిల నిరసనల మధ్య రాజ్యసభ సోమవారానికి వాయిదా పడింది.

# జనగణన లెక్కల తర్వాతే డీలిమిటేషన్..!

(మొదటి పేజీ తరువాయి)

జస్టిస్ సూర్యకాంత్ ఆధ్వర్యంలోని ధర్మాసనం ఈ నిర్ణయం తీసుకుంది. కేంద్రపాలిత ప్రాంతమైన జమ్మూకశ్మీర్ తో పోలిస్తే, రాష్ట్రాలలో డీలిమిటేషన్ కు సంబంధించిన నిబంధనలు భిన్నంగా ఉన్నాయనే వాదనను కూడా ధర్మాసనం తిరస్కరించింది. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టంలోని సెక్షన్ 26ను అమలు చేసేలా కేంద్రానికి ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ ప్రొఫెసర్ కె. పురుషోత్తం రెడ్డి దాఖలు చేసిన పిటిషన్ పై సుప్రీంకోర్టు ఈ తీర్పు ప్రకటించింది. ఈ సందర్భంగా రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల పాలన విషయంలో గల తేడాను కూడా ధర్మాసనం ప్రస్తావించింది. జమ్మూ కశ్మీర్ పునర్వ్యవస్థీకరణ చట్టం ప్రకారం జమ్మూ కశ్మీర్ ను కేంద్రపాలిత ప్రాంతంగా తిరిగి ఏర్పాటు- చేయడం వల్ల రాజ్యాంగంలోని 7వ భాగంలోని 3వ అధ్యాయంలోని నిబంధనలు వర్తించబోవని జస్టిస్ సూర్యకాంత్ ఆధ్వర్యంలోని ధర్మాసనం స్పష్టం చేసింది. జమ్మూకశ్మీర్ కేంద్రపాలిత ప్రాంతంలో మాత్రమే డీలిమిటేషన్ పక్రియ చేపట్టి, ఆంధ్రప్రదేశ్, తెలంగాణలను మినహాయించడం రాజ్యాంగ విరుద్ధమన్న వాదనను కూడా కోర్టు తిరస్కరించింది. రాజ్యాంగం ఆర్టికల్ 170(3) ప్రకారం డీలిమిటేషన్ కోసం వచ్చిన పిటిషన్ ను స్వీకరించడానికి వీలు లేదని కోర్టు పేర్కొంది. ఆంధ్రప్రదేశ్ పునర్ వ్యవస్థికరణ చట్టం లోని సెక్షన్ 25 డీలిమిటేషన్ కు సంబంధించిన రాజ్యాంగం ఆర్టికల్ 170కి లోబడి ఉందని, దీని ప్రకారం 2026 లో చేపట్టనున్న జనాభా లెక్కల షెడ్యూల్ గణాంకాలను ప్రచురించిన తర్వాత మాత్రమే డీలిమిటేషన్ నిర్వహించవచ్చని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. అంతకు ముందు విచారణ సందర్భంగా పిటిషనర్ తరుపు న్యాయవాది తన వాదనలను వినిపిస్తూ, ఏపీ, తెలంగాణాలను మినహాయించి, కొత్తగా ఏర్పడిన జమ్మూకశ్మీర్ కేంద్రపాలిత ప్రాంతంలోనే అసెంబ్లీ, పార్లమెంటరీ నియోజకవర్గాల డీలిమిటేషన్ చేపట్టడం అసమంజసం, రాజ్యంగ విరుద్ధమని పేర్కొన్నారు. జమ్మూ కశ్మీర్ కోసం చేపట్టిన డీలిమిటేషన్ పక్రియను ప్రస్తావిస్తూ, ఆంధప్రదేశ్ పునరవ్యవస్థీకరణ చట్టం అమలులోకి వచ్చిన తర్వాత నియమింపబడిన ఏకై-క కమిషన్ ఈ డీలిమిటేషన్ కమిషన్ అని పిటిషనర్ తరుపు న్యాయవాది వాదించారు. ఈ సందర్భంలో సుప్రీంకోర్టు జస్టిస్ జోక్యం చేసుకుంటూ, కేంద్రం ఎప్పుడు డీలిమిటేషన్ చట్టం చేసినా అది అన్ని రాష్ట్రాలకు ఒకే విధంగా వర్తింపజేయాలన్నది మీ ఉద్దేశ్యమా అని న్యాయవాదిని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం తరుపున హాజరైన అదనపు సొలిసిటర్ జనరల్ కె.ఎం. నటరాజ్ తన వాదనలో ఆంధప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టంలోని సెక్షన్ 26ను ఎత్తిచూపారు. ఈ రాష్ట్రాలు డీలిమిటేషన్ పక్రియకోసం 2026 జనాభా లెక్కలవరకూ వేచి ఉండవలసిందేనని పేర్కొన్నారు. డీలిమిటేషన్ అనేది పెద్దఎత్తున చేపట్టవలసిన కసరత్తు అనీ, రాత్రికి రాత్రే దీనిని చేపట్టలేమని నాగరాజ్ వాదించారు. 2022లో ప్రొఫెసర్ పురుషోత్తంరెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ కోటేశ్వర్‌సింగ్ ధర్మాసనం తుది ఉత్తర్వులు జారీ చేసింది. ఏపీ పునర్‌వ్యవస్థీకరణ చట్టంలోని సెక్షన్ 26 ప్రకారం నియోజకవర్గాల పెంపు ప్రతిపాదనకు ఆదేశాలు ఇవ్వాలని పిటిషనర్ కోరారు. జమ్మూకశ్మీర్‌లో పునర్విభజన చేసే సమయంలో ఏపీ విభజన చట్టాన్ని పక్కన పెట్టి రాజ్యాంగ విరుద్ధంగా వ్యవహరించారని పేర్కొన్నారు. దీనికి ధర్మాసనం స్పందిస్తూ..170(3) అధికరణం ప్రకారం ఏపీ విభజన చట్టంలో సెక్షన్ 26కి పరిమితి ఉందని తెలిపింది. కేంద్ర పాలిత ప్రాంతాలతో పోల్చినప్పుడు రాష్ట్రాల్లో డీలిమిటేషన్‌కు సంబంధించిన నిబంధనలు భిన్నంగా ఉంటాయని సర్వోన్నత న్యాయస్థానం వ్యాఖ్యానించింది. జమ్మూకశ్మీర్‌పై ప్రత్యేక దృష్టి సారించారన్న పిటిషనర్ వాదనను న్యాయస్థానం తిరస్కరించింది. జమ్మూకశ్మీర్ కోసం జారీ చేసిన నియోజకవర్గాల పునర్విభజన నోటిఫికేషన్ నుంచి ఆంధ్రప్రదేశ్, తెలంగాణను మినహాయించడం.. ఏకపక్షం, వివక్ష కాదని స్పష్టం చెప్తూ పురుషోత్తం రెడ్డి పిటిషన్ సుప్రీంకోర్టు కొట్టివేసింది.

--------------

## ఉచిత బస్సులో ఇన్ని కొర్రీలా

### - ఎక్స్ వేదికగా షర్మిల విమర్శలు

**తొలి అక్షరం/విజయవాడ, జూలై 25 :** ఆంధప్రదేశ్ లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకం నిబంధనలపై ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల విమర్శలు గుప్పించారు. చిన్న పథకానికి ఇన్ని కొర్రీలు ఎందుకని అంటూ ప్రశ్నించారు. ఈ మేరకు ఆమె తన ఎక్స్ ఖాతాలో పోస్ట్ పెట్టారు. చంద్రబాబు ప్రకటించిన సూపర్ సిక్స్ హామీలు సూపర్ ఫ్లాప్ అన్నారు. ఆగస్ట్ 15న మహిళలకు ఉచిత బస్సు అంటున్నారు. ఉచిత బస్సు పథకం జిల్లాల వరకే పరిమితం చేస్తారట. చిన్న పథకానికి ఇన్ని కొర్రీలు ఎందుకు?. రాష్ట్రం మొత్తం ఉచిత ప్రయాణం కల్పిస్తే మీకు జరిగే నష్టం ఏంటి?. రాష్ట్రంలో రోజుకు 16 లక్షల మంది మహిళలు ప్రయాణిస్తున్నారని ఆర్టీసీ చెప్తుంది. ఒక జిల్లా నుంచి మరో జిల్లాకి వెళ్లడానికి ఉచితం ఎందుకు ఇవ్వరు?. తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల మాదిరిగా రాష్ట్రం మొత్తం ఉచితంగా ప్రయాణం కల్పించండని ఆమె సూచించారు.

## బిసి రిజర్వేషన్లు తప్పల తడక


(మొదటి పేజీ తరువాయి)

42 శాతం రిజర్వేషన్లతో బిసిలకు న్యాయం జరగదని చెప్పారు. బిసి రిజర్వేషన్ వల్ల ఎంఐఎం పార్టీకే లబ్ది చేకూరుతుందని అన్నారు. బిసిని ముఖ్యమంత్రి చేసిన చరిత్ర కాంగ్రెస్ కు ఉందా అని ప్రశ్నించారు. బిసిని ప్రధానిని చేసిన ఘనత బిజెపిదే అని కొనియాడారు. రాజకీయ లబ్ది కోసమే బిసి రిజర్వేషన్ అంశాన్ని రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎత్తుకుందని విమర్శించారు. ప్రజలు తిరస్కరిస్తున్నా కాంగ్రెస్ కు బుద్ధి రాలేదని మండిపడ్డారు. అధికారంలో ఉన్న 3 రాష్ట్రాల్లో కాంగ్రెస్ ఓడిపోతుందని, నరేంద్ర మోడీ కులాన్ని కాంగ్రెస్ ప్రభుత్వమే బిసి జాబితాలో చేర్చిందని చెప్పారు. పెంచిన బిసి రిజర్వేషన్లతోనే ఎన్నికలు జరగాలని కోరుకుంటున్నాం అని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. ఇకపోతే హైదరాబాద్ మెట్రో ఫేస్- 2 గురించి తెలంగాణ ముఖ్యమంత్రి పచ్చి అబద్ధాలు చెబుతున్నారు అని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఆరోపించారు. ఈ మధ్యనే డిపీఆర్ కేంద్రానికి వచ్చింది.. మెట్రోపై అవగాహన లేకుండా రాష్ట్ర ప్రభుత్వం మాట్లాడుతుంది.. మెట్రో గురించి కాంగ్రెస్ సర్కార్ ఇంకా సమాచారం ఇవ్వాల్సి ఉంది.. సీఎంకి మెట్రో గురించి అవగాహన లేదు.. మెట్రో లైన్ల నిర్వాహణ ఎవరు చేస్తారు.. నష్టాలు ఎవరు భరిస్తారు.. గతంలో ఇచ్చిన సంస్థకు రెండో దశ నిర్మాణ నిర్వాహణ ఇస్తారా.. కొత్త సంస్థ వస్తే వాటితో సమన్వయం ఒప్పందం అంశాలు కేంద్రానికి తెలియజేయాల్సి ఉంటు-ందన్నారు. మెట్రో విషయంలో కేంద్రం రాష్ట్రానికి సహకారంతో పాటు- నిధులను ఇస్తుంది.. మెట్రో విషయంలో కేంద్ర- రాష్ట్ర అధికారులతో సమావేశం ఏర్పాటు-కు మోడీ సర్కార్ సిద్ధంగా ఉంది అని కిషన్ రెడ్డి వెల్లడించారు. ఇక, నేను రాష్ట్ర అంశాలను అనేక సార్లు కేంద్రమంత్రుల దృష్టికి తీసుకెళ్లాను అని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. ముఖ్యమంత్రి వేసే పనికిరాని ప్రశ్నలకు నేను సమాధానం చెప్పాను అని తేల్చి చెప్పారు. కేసీఆర్ ను కాపాడాలని రాహుల్ గాంధీ చూస్తున్నారు.. కాంగ్రెస్- బీఆర్ఎస్ పార్టీల మధ్య అవగాహన కుదిరింది.. ఇక, బండి సంజయ్- ఈటల రాజేందర్ విషయంలో బీజేపీ అధిష్టానం నిర్ణయం తీసుకుంటుందని కిషన్ రెడ్డి తెలిపారు.

# బెంగాల్ తీరం దాటిన వాయుగుండం

### - నాలుగు రోజుల పాటు తేలికపాటి వర్షాలు


**తొలి అక్షరం/హైదరాబాద్, జూలై 25 :** వాయువ్య బంగాళాఖాతం, బెంగాల్ తీర ప్రాంతంలో ఏర్పడిన వాయుగుండం పశ్చియ వాయువ్య దిశగా కదిలి ఉదయం బెంగాల్-బంగ్లా తీరాలను దాటిందని వాతావరణశాఖ తెలిపింది. సాగర్ ద్వీపానికి 80 కిలోమీటర్ల దూరంలో కేంద్రీకృతమై ఉందని పేర్కొంది. రాబోయే 24గంటల్లో ఉత్తర ఒడిశా, జార్ఖండ్ మీదుగా వాయువ్య, పశ్చిమ దిశగా కదిలే అవకాశం ఉందని తెలిపింది. ఉత్తరప్రదేశ్, ఉత్తర ఛత్తీస్‌గఢ్, ఒడిశా మీదుగా వాయుగుండం కేంద్రం వరకు ఉపరితల ద్రోణి సగటు- సముద్రమట్టానికి 4.5 కిలోమీటర్ల ఎత్తు వరకు కొనసాగుతుందని పేర్కొంది. ఇదిలా ఉండగా.. రాగల నాలుగురోజులు రాష్ట్రంలో తేలికపాటి నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. శుక్రవారం ఆదిలాబాద్,



ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జయశంకర్, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, హన్మకొండ, జనగాం, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని పేర్కొంది. శనివారం రాష్ట్రవ్యాప్తంగా అక్కడక్కడ ఉరుములు, మెరుపులు, బలమైన ఈదురుగాలులతో కూడిన వానలు పడే అవకాశాలున్నాయని వివరించింది. ఆదివారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని వివరించింది. సోమవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వివరించింది. ఇదిలా ఉండగా.. గడిచిన 24 గంటల్లో రాష్ట్రవ్యాప్తంగా పలుచోట్ల తేలికపాటి నుంచి భారీ వర్షాలు కురిశాయి. నిజామాబాద్, వికారాబాద్, కొత్తగూడెం, ఖమ్మం, ములుగు, వరంగల్, జనగాం, జయశంకర్, పెద్దపల్లి, మంచిర్యాల, కుమ్రంభీం ఆసిఫాబాద్‌లో వర్షాలు కురిశాయి. అత్యధికంగా ఆసిఫాబాద్ జిల్లా రవీంద్రనగర్‌లో 7.5, కౌటాలలో 7.4, లోనవెల్లి 6.7 సెంటీ-మీటర్ల భారీ వర్షపాతం నమోదైంది.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటుదాం

- అన్ని స్థానాల్లో గెలుపొందేలా ప్రతి కార్యకర్త కృషి చేయాలి
- బీఆర్ఎస్ హయాంలో కొనసాగిన సంక్షేమ పథకాలపై విస్తృతంగా చర్చ చేయండి
- గెలుపే లక్ష్యంగా ఈ క్షణం నుంచే పని చేయండి
- నియోజకవర్గ విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే వై.అంజయ్య యాదవ్
- ఆరు జడ్పిటిసిలు, ఆరు ఎంపీపీలు గులాబీ పార్టీ కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేసిన వై. అంజయ్య యాదవ్
- విస్తృత స్థాయి సమావేశానికి అన్ని గ్రామాల నుంచి తరలివచ్చిన గులాబీ క్యాడర్
- నేతల ప్రసంగాలతో కార్యకర్తల్లో కొత్త జోష్
- కాంగ్రెస్ ప్రభుత్వం అట్టర్ ఫ్లాప్ అయిందని కార్యకర్తల మండిపాటు
- మోసపూరిత మాటలతో అధికారంలోకొచ్చిన కాంగ్రెస్ ను ప్రజలు నమ్మలేరని చెప్పిన నేతలు
- స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ క్లీన్ స్వీప్ చేస్తుందని నాయకుల ధీమా
- పార్టీలోనే ఉంటూ పార్టీని మోసం చేసే నాయకులు ఇప్పుడే పార్టీని విడాలని నేతల హెచ్చరిక







**తొలి అక్షరం/షాద్ నగర్, జులై 25:** స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త ఈ క్షణం నుంచి కృషి చేయాలని మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ పిలుపునిచ్చారు. సర్పంచ్, ఎంపీటీసీ , జెడ్పిటిసి, మున్సిపల్ ఎన్నికల్లో మన సత్తా చాటాలని, అభ్యర్థుల గెలుపు కోసం ఐకమత్యంతో పని చేయాలని కార్యకర్తలకు సూచించారు. శుక్రవారం ఫరూఖ్ నగర్ మండలం హాజిపల్లి గ్రామంలోని ఎ.వి కన్వెన్షన్ హాల్ లో నిర్వహించిన నియోజకవర్గ విస్తృతస్థాయి కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. త్వరలోనే స్థానిక సంస్థల ఎన్నికలు రాబోతున్నాయని, అందుకు పార్టీ క్యాడర్ సిద్ధంగా ఉండాలని కోరారు. ఇప్పటి నుంచే గెలుపు కోసం తగిన ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలని, అభ్యర్థుల గెలుపులో ప్రతి కార్యకర్త భాగస్వామ్యం ఉండాలని కోరారు. కెసిఆర్ హయాంలో రాష్ట్రంలో కొనసాగిన సంక్షేమ పథకాలపై, వాటి ప్రయోజనాలపై ప్రజల్లో విస్తృతంగా చర్చ జరపాలని పిలుపునిచ్చారు. రైతుబంధు, రైతు బీమా, కల్యాణ లక్ష్మి కెసిఆర్ కిట్లు, రెండువేల పింఛన్లు, దళిత బంధు, బీసీ బందు, మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ, గురుకుల పాఠశాలలో ఏర్పాటు, నూతన గ్రామపంచాయతీలో ఏర్పాటు, పల్లె ప్రగతి ద్వారా గ్రామాల నిర్వహణ వంటి కార్యక్రమాల పైన ప్రజల్లో విస్తృతంగా చర్చ జరిపి, నేటి కాంగ్రెస్ ప్రభుత్వం పనితీరును పోలుస్తూ ప్రజలకు వివరంగా చెప్పాలని కోరారు. అధికారంలో లేకపోయినా గ్రామీణ ప్రాంతాలలో పార్టీ క్యాడర్ చెదిరిపోలేదని, మన పార్టీపై, పార్టీ అధినేత కేసీఆర్ పై గట్టి నమ్మకం ఉందనే విషయం మనకు తెలుస్తుందని, ప్రజలు సైతం కేసీఆర్ ను మరువలేకపోతున్నారని గుర్తు చేశారు. కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నన్ని రోజులు తెలంగాణ ప్రజలు సుఖ సంతోషాలతో ఉన్నారని, అన్ని వర్గాల ప్రజలకు ప్రభుత్వ ఫలాలు అందాయని స్పష్టం చేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో జరిగిన పొరపాట్లను మరోమారు చేయొద్దని, గెలుపు కోసం శత విధాలుగా ప్రయత్నించి పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని స్పష్టం చేశారు. క్షేత్రస్థాయిలో పార్టీ కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ గెలుపే లక్ష్యంగా పనిచేయవలసిన అవసరం ఉందని, అందుకు చిన్న కార్యకర్త తో పాటు పెద్ద నాయకుల వరకు సహకరించాలని కోరారు. ఇదిలా ఉంటే కాంగ్రెస్ ప్రభుత్వం పనితీరుపై పలువురు నేతలు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మోసపూరిత ప్రకటనలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో అట్టర్ ఫ్లాప్ అయిందని, ఏ ఒక్క సంక్షేమ పథకాన్ని కూడా పూర్తిస్థాయిలో అమలు చేయలేక చేతులెత్తేసిందని వండిపడ్డారు. నియోజకవర్గంలో సైతం నిరంకుశ తత్వ పాలన కొనసాగుతుందని, ఓ పాఠశాలలో పుస్తకాలను పంచుతామంటే కూడా పంచనివ్వని దృష్టికి చేరుకుందని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. రైతుబంధు నిధులు, రైతు రుణమాఫీ నిధులు అర్హత కలిగిన రైతులకు సైతం ఇవ్వలేదని ఘోరాతీ ఘోరంగా కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేసిందని వాపోయారు. వడ్లకు బోనస్ ఇస్తామని చెప్పి చేతులెత్తేసిందని, మహిళలకు 2500 పింఛను ఊసే లేదని, 4000 పింఛన్ల పెంపు పై ఇప్పటికి స్పష్టత లేదని వాపోయారు. ఎక్కడ కూడా అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు కనిపిస్తే లేవని, కేవలం తమ స్వార్థ రాజకీయాల కోసం అర్థం లేని ఆరోపణలు చేస్తూ కాంగ్రెస్ నాయకులు కాలయాపన చేస్తున్నారు తప్ప, ప్రజలకు మంచి చేద్దామని ఉద్దేశం లేదని మండిపడ్డారు. కాంగ్రెస్ మోసపూరిత వైఖరిని ప్రజలు గ్రహించారని, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ క్లీన్ స్వీప్ అవుతుందని, అన్ని స్థానాల్లో గెలుపొంది మరో మారు షాద్ నగర్ గడ్డపై బీఆర్ఎస్ జెండాను ఎగరవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. షాద్ నగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ మాజీ ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర ఆలయ అభివృద్ధి భక్తాగ్రేసులదే

- షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింలు
- జానంపేట వెంకటేశ్వర స్వామి దేవాలయంలో సంప్రోక్షణ కార్యక్రమాలు
- 25 రోజులపాటు గర్భాలయంలో మరమ్మత్తులు
- బాలాలయంలో స్వామివారి దర్శనానికి ఏర్పాట్లు
- చరిత్ర కలిగిన శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం అభివృద్ధి బాధ్యత భక్తులదే
- హాజరైన సీఐ విజయ్ కుమార్, మీడియా ప్రతినిధులు, పట్టణ ప్రముఖులు, భక్తులు





**తొలి అక్షరం/షాద్ నగర్, జులై 25:** జానంపేట శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర ఆలయ అభివృద్ధి భక్తాగ్రేసులదేనని షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు బక్కని నర్సింలు స్పష్టం చేశారు. శుక్రవారం రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణ కేంద్రంలోని జానంపేట శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి పురాతన చరిత్ర గల ఆలయంలో సంప్రోక్షణ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా గర్భాలయంలో స్వామి వారి విగ్రహ ప్రతిష్ట జరిగి పాతికేళ్లు గడిచిన సందర్భంగా ఆలయ సంప్రోక్షణ, అదేవిధంగా గర్భాలయంలో మరమ్మత్తులు చేపట్టనున్నట్లు బక్కని నరసింహులు తెలిపారు. దాదాపు 25 రోజులపాటు జరిగే ఈ మరమత్తు కార్యక్రమాల అనంతరం పవిత్రోత్సవాలు, మహా కుంభాభిషేకం కార్యక్రమాలను చేపట్టనున్నట్లు తెలిపారు. పురాణాల ప్రకారం బహమనీ సుల్తానుల చరిత్ర ప్రకారం పెద్ద జానమ్మపేటలో శ్రీ లక్ష్మి వెంకటేశ్వర దేవాలయాన్ని 1692లో అప్పటి వనపర్తి రాజ సంస్థానాదిశలు సవాయి వెంకట్ రెడ్డి ఈ ఆలయాన్ని నిర్మించాలని మాజీ ఎమ్మెల్యే బక్కనే తెలిపారు. వనపర్తి రాజు బహిర్ గోపాలరావు శ్రీ వెంకటేశ్వర స్వామి భక్తులు కావడంతో ఈ ప్రాంతంలో షాద్ నగర్ నుండి హల్వాల సికింద్రాబాద్ వరకు ఎన్నో వెంకటేశ్వర స్వామి దేవాలయాలను ఆనాడు నిర్మించడం జరిగిందని గుర్తు చేశారు. 1724 తర్వాత ఆలయ బాగోగులు కరువై శిథిలావస్థకు జానంపేట శ్రీలక్ష్మి వెంకటేశ్వర దేవాలయం చేరుకుందని ఆ తర్వాత 1994లో తాను ఎమ్మెల్యేగా గెలుపొందాక, తిరుమల తిరుపతి దేవస్థానం (టిటిడి) దేవస్థానం బోర్డు సభ్యుడిగా ఉన్న సమయంలో ఈ దేవాలయాన్ని తిరుమల తిరుపతి దేవస్థాన ప్రధాన పూజారి మాడంబాకం శ్రీనివాస భట్టాచార్యులు అగమశాస్త్ర ప్రకారం శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర దేవాలయాన్ని మరమ్మత్తులు చేయించి పాతికేళ్ల క్రితం తిరుపతి నుండి మూలవిరాట్ శిలా విగ్రహాన్ని తెప్పించి పున ప్రతిష్ట చేశామని బక్కని తెలిపారు. ఎంతో చారిత్రాత్మకమైన ఈ దేవాలయాన్ని ఆనాటి నుండి ఈనాటి వరకు భక్తులు సందర్శిస్తున్నారని కర్ణాటక మహారాష్ట్ర ఆంధ్రప్రదేశ్ తదితర రాష్ట్రాల నుండి విదేశాల నుండి భక్తులు ఇక్కడికి స్వామివారి దర్శనానికి వస్తుంటారని తెలిపారు. ఈ దేవాలయాన్ని మరమ్మతులు చేసి నేటి వరకు దేవాలయ సంరక్షణ చేపడుతున్న భక్త కేసులదే ఇదంతా పుణ్యమని వారికి జీవితాంతం రుణపడి ఉంటామని తెలిపారు. **మరమ్మత్తు పనులను ప్రారంభించిన "బక్కని"** శ్రీలక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవాలయం గర్భాలయంలో సంరక్షణ కార్యక్రమాలను శుక్రవారం వేద పండితులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు పెద్ద ఎత్తున జరిగాయి. గర్భాలయంలో మరుమత్తు పనులను మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింలు ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి సిఐ విజయ్ కుమార్, ప్రముఖులు భక్తులు పలమట్ల బాలరాజ్, సాయిశ్వర్ రెడ్డి, కిషన్ సెట్, ప్రముఖ పాత్రికేయుడు లట్టుపల్లి మోహన్ రెడ్డి, సీనియర్ జర్నలిస్టులు కెపి, రాఘవేందర్ గౌడ్, రాకేష్, క్రిష్, ఎస్బి బాలు, జగన్, ఆలయ నిర్వాహకులు భూపాల్ తదితర భక్తులు పాల్గొన్నారు.

## పూసల తండాలో వైద్య శిబిరం



**తొలి అక్షరం/నరసింహుల పేట జులై 25:** ప్రాథమిక ఆరోగ్య కేంద్రము వైద్యాధికారి డాక్టర్ కవిత ఆదేశాల మేరకు ముంగి మడుగు ఉప కేంద్రము పూసలు తండా నందు ఏర్పాటుచేసిన ఉచిత ఆరోగ్య వైద్య శిబిరమలో 46మందికి బిపి మరియు షుగర్ , ఒక్కరికి జ్వరము పరీక్షలు చేసి ఉచితముగా మందులు ఇవ్వడం జరిగినది. ఈ వర్షాకాలంలో వచ్చే వ్యాధులు తీసుకోవలసిన తాగే నీరు తినే ఆహార పదార్థాలు జాగ్రత్తలు వారంలో రెండు రోజులు మంగళవారము మరియు శుక్రవారము రోజు ఇంట్లో వాడుకునే నీరు నిల్వ చేసుకునే పాత్రలు శుభ్రం చేసి ఆరబెట్టాలని సూపర్వైజర్ ఆరోగ్య విద్య చెప్పారు. ఎం ఎల్ హెచ్ పి మమత. హెల్త్ సూపర్వైజర్ సుజాత సిస్టర్ నాగలక్ష్మి ఆశా రసూల్ బి పాల్గొనడం జరిగినది...

## ఉచిత వైద్య శిబిరం

**- 50 మందికి పరీక్షలు**



**తొలి అక్షరం/నరసింహుల పేట జూలై 25:** ప్రాథమిక ఆరోగ్య కేంద్రము వైద్యాధికారి డాక్టర్ కవిత ఆదేశానుసారము పడమటి గూడెం ఉప కేంద్రము తూర్పు తండా గ్రామపంచాయతీ పరిధిలోని ఏర్పాటుచేసిన ఉచిత ఆరోగ్య వైద్య శిబిరము లోడాక్టర్ వాణి తెలిపారు అనంతరం ఆమె మాట్లాడుత తూర్పు తండా నుండి వచ్చిన 51 మందికి బిపి మరియు షుగర్ ,3 మందికి జ్వరము పరీక్షలు చేసి ఉచితముగా మందులు ఇవ్వడం జరిగినది. ఈ వర్షాకాలంలో వచ్చే వ్యాధులు తీసుకోవలసిన తాగే నీరు తినే ఆహార పదార్థాలు జాగ్రత్తలు వారంలో రెండు రోజులు మంగళవారము మరియు శుక్రవారము రోజు ఇంట్లో వాడుకునే నీరు నిల్వ చేసుకునే పాత్రలు శుభ్రం చేసి ఆరబెట్టాలని మంగమ్మ సూపర్వైజర్ గారు ఆరోగ్య విద్య చెప్పారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ మంగమ్మ సిస్టర్ శారద ఆశా వర్కర్లు మల్లికాంబ ఉమా యాక లక్ష్మి పాల్గొనడం జరిగినది...


## ఇందిరమ్మ ఇండ్ల పనులను పరిశీలించినరామన్నపేట ఎంపీడీవో ఏ. రాములు




**తొలి అక్షరం/రామన్నపేట: జులై 25:**రామన్నపేట కొమ్మాయి గూడెం లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పరిశీలన చేసి, లబ్దిదారు లకు అవగాహన కల్పించి త్వరితగతిన నిర్మించాలని చెప్పటం జరిగింది. ఎంపిడిఓ ఏ. రాములు, వారి వెంట , ఎంపీ వో రవూఫ్అలీ,పంచాయితీ కార్యదర్శి లావణ్య లబ్ధిదారులు పాల్గొన్నారు.

## దశదిన కార్యక్రమంలో పాల్గొన్న ఎడ్ల మహేందర్ రెడ్డి తాజా మాజీ సర్పంచ్ వెల్లంకి

**తొలి అక్షరం/రామన్నపేట: జులై 25:**రామన్నపేట మండలం వెల్లంకి గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకురాలు రవ్వ అనసూర్య ఇటీవల గుండెపోటుతో మరణించారు. వారి దశదినకర్మకు మాజీ సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డి హాజరై ఆమె చిత్రపటానికి పూలమాల లేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రవ్వ అనసూర్య మరణం పార్టీకి తీరని లోటని అన్నారు. వారి కుటుంబ సభ్యులకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి తమ సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేశారు. వీరి వెంట బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు పున్న వెంకటేశం, కార్యదర్శి పిట్ట మహేందర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎడ్ల నరేందర్ రెడ్డి, ఇడేం శ్రీనివాస్, ఎడ్ల రామచంద్రారెడ్డి కార్యకర్తలు పాల్గొన్నారు.



## అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్‌గా పదోన్నతి

**- జిల్లా ఎస్పీ శ్రీ సుధీర్ రాంనాథ్ కేకన్, ఐపీఎస్‌ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసిన సదయ్య..**



**తొలి అక్షరం/కేసముద్రం జూలై 25:** మహబూబాద్ జిల్లా కేసముద్రం పోలీస్ స్టేషన్‌కు చెందిన 1990 బ్యాచ్‌కు చెందిన శ్రీ ఆర్. సాదయ్య (పీసీ నెం. 2106), హెడ్ కానిస్టేబుల్ పదవిలోనుండి అసిస్టెంట్ సబ్ ఇన్‌స్పెక్టర్ ఏఎస్‌ఐగా పదోన్నతి పొందారు.జిల్లా ఎస్పీ అభినందనలు తెలియజేశారు. కొత్త పదవుల్లో వారు మరింత నిబద్ధతతో, సమర్థతతో సేవలందించాలని సూచించారు. ప్రజల సమస్యలపై స్పందన, నైతిక విలువలు, క్రమశిక్షణ వంటి అంశాల్లో ఆదర్శంగా నిలవాలని ఎస్పీ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ సుధీర్ రాం నాథ్ కేకన్ గారు అధికారులకు ఈ సూచనలు చేశారు:ప్రజలతో మమేకం అయ్యే విధంగా పని చేయాలి.పోలీస్ శాఖపై ప్రజల్లో నమ్మకాన్ని మరింతగా బలపరచాలి.సేవలో నిష్ట, నిజాయితీకి ప్రాధాన్యత ఇవ్వాలి.యువ పోలీస్ సిబ్బందికి ఆదర్శంగా నిలవాలి.జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణ కోసం వారి సేవలు మరింత అవసరమవుతాయని జిల్లా ఎస్పీ తెలియజేశారు.

## తిరుమల ల్యాబ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న టి జె యు జిల్లా అధ్యక్షులు షానూర్ బాబా



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 25:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన తిరుమల ల్యాబ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా. అనంతరం ల్యాబ్ ఇంచార్జి అవిశెట్టి మధుకు శుభాకాంక్షలు తెలిపారు. వారితోపాటు టి జె యు మండల అధ్యక్షులు గడ్డం నాగరాజు , టి జె యు జిల్లా ఉపాధ్యక్షులు గుర్రం మల్లేష్, టిజెయు జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు సుమలత, టి జె యు మండల ఉపాధ్యక్షులు షేక్ అజిజ్, తదితరులు పాల్గొన్నారు.

## కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్నం భోజనం పరిశీలన



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 25:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం)మండలం కూరెళ్ల గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యా యులు మధ్యాహ్న భోజనాన్ని పరి శీలించారు. మధ్యాహ్న భోజనం సంతృప్తికరంగా ఉందని వ్యక్తం చేశారు. అదేవిధంగా వంట వాళ్లకు వానాకాలం ఆకుకూరలు గాని ఇతర కూరగాయలు గాని శుభ్రం చేసి ఉండాలని, వంట పాత్రలు శుభ్రంగా ఉండాలని సూచించారు. వీరి వెంట ప్రధానోపాధ్యాయులు కట్ట రమేష్, ఉపాధ్యాయులు జోగు ఆనంద్ మరియు, హైస్కూల్ ఉపాధ్యాయులు జానయ్య, అంజయ్య, పాల్గొన్నారు.

## మున్సిపల్ 7వ వార్డు ఆఫీసు ప్రారంభించిన కమీషనర్

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 25:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపాలిటీ లోని 7వ వార్డు ఆఫీస్ ప్రారంభం అయింది. మున్సిపల్ కమిషనర్ చేతుల మీదగా ఆలేరు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఎంఎ ఎజాస్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.7వార్డ్ కాంగ్రెస్ పార్టీ సభ్యుడు కాసుల భాస్కర్,బీజాని భాస్కర్, కల్వకుంట్ల లోకేష్, జూకంటి సంపత్,మెరుగు శ్రీధర్, సాగర్, ఆలేటి పాండు, చింతకింది రేణుక, వేణుగోపాల్, దూడల రాజశేఖర్, పూర్ణచందర్, వార్డ్ ఆఫీసర్లు, పాల్గొన్నారు.




## తెలంగాణ మాదిగ జర్నలిస్ట్ ఫోరం నూతన కమిటీ ఎన్నిక


- పరిశీలకులుగా రాష్ట్ర నాయకులు బూర్గుల నాగేందర్ జిన్నా లచ్చయ్య
- మరిపెడ మండల నూతన అధ్యక్షుడుగా చింత వెంకన్న



**తొలి అక్షరం/మరిపెడ జులై 25:** తెలంగాణ మాదిగ జర్నలిస్ట్ ఫోరం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు బూర్గుల నాగేందర్ మాదిగ, చుక్క అశోక్ రాష్ట్ర కార్యదర్శి, ముఖ్యఅతిథిగా విచ్చేసి మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపల్ కేంద్రంలోని ఆర్ ,బి గెస్ట్ హౌస్ లో తెలంగాణ మాదిగ జర్నలిస్ట్ ఫోరం మరిపెడ మండలంనూతన మండల కమిటీని నియమించడం జరిగింది తెలంగాణ మాదిగ జర్నలిస్ట్ ఫోరం మరిపెడ మండలం నూతన మండల అధ్యక్షులు చింత వెంకన్న, ఉపాధ్యక్షులు గంగుల వెంకటేష్, కార్యదర్శి తప్పెట్ల సురేష్ ,కోశాధికారి భాష్పంగు వెంకన్న, సహాయ కార్యదర్శి భాష్పంగ్ సోమన్న,రాష్ట్ర నాయకులు జిన్నా లచ్చయ్య, ఈ కార్యక్రమంలో తెలంగాణ మాదిగ జర్నలిస్టు ఫోరం తొర్రూర్ మండల జర్నలిస్టులు, నరసింహులపేట మండల జర్నలిస్టులు, పెద్దవంగర జర్నలిస్టులు, ఇతర మండల జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు అనంతరం తెలంగాణ మాదిగ జర్నలిస్ట్ ఫోరం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు బూర్గుల నాగేందర్ మాదిగ, తెలంగాణ మాదిగ జర్నలిస్టు ఫోరం వాల్ పోస్టర్ ను ఆవిష్కరించారు

## బనకచర్ల ప్రాజెక్ట్ నిర్మాణాన్ని నిలిపివేయాలి

- BRSV మహబూబాబాద్ జిల్లా కమిటీ సభ్యులు అధ్యక్షుడు గుగులోతు రవినాయక్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధారావత్ భాస్కర్



**తొలి అక్షరం/మరిపెడ జులై 25:** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రంలో RJRM డిగ్రీ కళాశాల మరియు TS మోడల్ జూనియర్ కళాశాల నందు BRSV రాష్ట్ర నాయకులు భూక్యా ప్రవీణ్ నాయక్ ఆధ్వర్యంలో విద్యార్థులకు బనకచర్ల ప్రాజెక్ట్ నిర్మాణం వల్ల తెలంగాణకు జరిగే నష్టం గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు చంద్రబాబు మరియు రేవంత్ రెడ్డి చీకటి ఒప్పందం వల్ల తెలంగాణకు తీరని అన్యాయం జరుగుతుందని అన్నారు.కేంద్రం ఈ ప్రాజెక్టు నిర్మాణాన్ని ఆపకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు బనకచర్ల పేరుతో తెలంగాణ ప్రాంత నీటిని ఆంధ్రకు తరలించే కుట్రను, జరుగుతున్న అన్యాయంపై తెలంగాణ సమాజానికి వివరించాలని పిలుపునిచ్చారు చంద్రబాబు కుట్రలను తిప్పికొట్టకపోతే భవిష్యత్ తరాలు తీవ్రంగా నష్టపోతారని అన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ధారావత్ భాస్కర్ జిల్లా అధ్యక్షులు గుగులోతు రవి నాయక్ BRSV నియోజకవర్గ ఇంచార్జీ బండి దీపక్ చిన్నగూడూరు మండల నాయకులు బాదావత్ సురేష్ . బానోత్ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## పల్లె వెలుగు బస్సులు ప్రారంభించిన డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రనాయక్






**తొలి అక్షరం/నరసింహుల పేట జూలై 25:** ప్రజా ప్రయాణానికి కొత్త దిక్సూచినూతన బస్సు సేవలు ప్రారంభించిన ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ నరసింహులపేట మండల కేంద్రంలో ప్రభుత్వ విప్ మరియు డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ నూతన బస్సు సర్వీసులను ప్రజల సేవలోకి తీసుకువచ్చారు. ఈ సౌకర్యం మహబూబాబాద్ నుండి దంతాలపల్లి, కౌసల్యదేవిపల్లి,గుండం రాజుపల్లి వరకు ప్రయాణించే ప్రజలకు మరింత అనుకూలంగా నిలవనుంది. ముఖ్యంగా జంగిలిగొండ, కొత్తూరు వంటి అంతరించిపోయిన గ్రామాలకు ఇది ప్రయాణంలో తేలికతను కలిగించనుంది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్ మాట్లాడుతూ:పేదల ప్రయాణ అవసరాలు ప్రజల ప్రయాణాన్ని సౌకర్యవంతంగా, భద్రంగా మార్చడం ప్రభుత్వ బాధ్యతగా భావిస్తున్నాం. ఈ బస్సు సర్వీసులు విద్యార్థులకు, ఉద్యోగస్తులకు, రైతులకు ఎంతో ఉపశమనం కలిగిస్తాయి" అని అన్నారు.ప్రాంత ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటారని ఆశాభావం వ్యక్తం చేస్తూ, ప్రభుత్వానికి, రవాణా శాఖకు,ముఖ్యంగా శాసనసభ్యులు డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ మండల ప్రజలు కాంగ్రెస్ కార్యకర్తలు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ బస్సు ప్రయాణంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రమేష్. గ్రామ పార్టీ అధ్యక్షులు రామకృష్ణ. రజనీకాంత్ రెడ్డి. వెన్ను రవీందర్ రెడ్డి. మరిపెడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజశేఖర్. జిల్లా ప్రధాన కార్యదర్శి బొబ్బ సోమిరెడ్డి. మండల ప్రధాన కార్యదర్శి రమేష్. అల్వాల శ్రీనివాస్. మండల యూత్ అధ్యక్షులు పొన్నం శ్రీకాంత్. డోర్నకల్ యూత్ ప్రధాన కార్యదర్శి అనిల్. కాషా యాకయ్య. ఎండి మున్వర్. ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు దసురు నాయక్. బిసి సెల్ మండల అధ్యక్షులు వెంకన్న. రామన్నగూడెం గ్రామ పార్టీ అధ్యక్షులు ఎండి మహబూబ్ ఖాన్. రణధీర రెడ్డి.

## గురుకుల డిగ్రీ కళాశాలలో గెస్ట్ లెక్చరర్ పోస్టుల భర్తీకి దరాఖాస్తులు చేసుకోవాలి

- కళాశాల ప్రిన్సిపాల్ స్వప్న

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 25:** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం అనంతారంలోని గురుకుల డిగ్రీ కళాశాలలో గెస్ట్ లెక్చరర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ స్వప్న తెలిపారు. ఇంగ్లిష్, ఫిజికల్ సైన్స్, హిందీ, గణితం సబ్జెక్టుల్లో ఖాళీలు ఉన్నట్టు తెలిపారు.డిగ్రీ, బీఈడీ లేదా పీజీలో 50 శాతం మార్కులు సాధించిన అభ్యర్థులు జులై 26 లోపు కళాశాలలో దరఖాస్తును స్వయంగా సమర్పించాలని సూచించారు. వివరాలకు 96520 94994, 95051 10024 నెంబర్లలో సంప్రదించాలన్నారు.

## నూతన రేషన్ కార్డులు పంపిణీ చేసిన డోర్నకల్ ఎమ్మెల్యే



**తొలి అక్షరం/మరిపెడ జులై 25:** మహబూబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలో నీ ప్రముఖ ఆడిటోరియంలో నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్, డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ రామచంద్రనాయక్ గారు ముఖ్య అతిథిగా హాజరై, అర్హులైన కుటుంబాలకు రేషన్ కార్డులు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,రాష్ట్రంలో కొత్త యుగం మొదలైంది. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను కార్యరూపం దాల్చిస్తూ, ప్రతి పేద కుటుంబాన్ని ఆహార భద్రత కింద కవచంగా చుట్టేందుకు ప్రయత్నిస్తున్నాం," అన్నారు.డాక్టర్ రామచంద్రు నాయక్, గత ప్రభుత్వాల వైఫల్యాలపై సూటిగా వ్యాఖ్యానిస్తూ,పది సంవత్సరాల పాటు BRS ప్రభుత్వం పేదల మనుగడ పట్ల ఎంత నిర్లక్ష్యం చూపిందో ప్రజలందరికీ తెలిసిందే. ఒక్క కొత్త రేషన్ కార్డు కూడా ఇవ్వకపోవడం, వేలాది గర్జనల్ని ఊడిన గాలిలా విసిరేసింది. ఇప్పుడు పరిస్థితి మారింది. ప్రజల కష్టాలు గుర్తించి స్పందించే పాలన రేఖను కాంగ్రెస్ పార్టీ అందిస్తోంది," అని విమర్శించారు. అర్హత ఆధారంగా, పార్టీలకు అతీతంగా, సామాజిక న్యాయానికి కట్టుబడి రేషన్ కార్డుల పంపిణీ జరుగుతున్నదని తెలిపారు. ఇది కేవలం బియ్యం పంపిణీ కార్యక్రమం కాదు. ఇది పేదల మనోభావాలకు మర్యాద, వారి ఆకలికి అండగా నిలిచే ప్రభుత్వ బాధ్యత,అని అన్నారు గతంలో మధ్యవర్తుల చేతుల్లోకి వెళ్లే బియ్యం, నేడు నేరుగా లబ్ధిదారుల తలుపుతట్టేలా మారింది. ప్రతి తిండి గింజలో ప్రభుత్వ నిబద్ధతను ప్రజలు గమనిస్తున్నారు," అని ఆయన వివరించారు.కార్యక్రమంలో మండల నాయకులు, అధికార ప్రముఖులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## విద్యార్థుల భవిష్యత్తు మెరుగుపరిచే బాధ్యత ఉపాధ్యాయులదే...

- తాళ్లపూసపల్లి స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కోట కనకయ్య...



**తొలి అక్షరం/కేసముద్రం జులై 25:** మహబూబాద్ జిల్లా కేసముద్రం, విద్యార్థుల భవిష్యత్తు మెరుగుపరిచే బాధ్యత ఉపాధ్యాయులదని తాళ్లపూస పల్లి స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కోట కనకయ్య అన్నారు. శుక్రవారం తాళ్లపూసపల్లి జడ్పీ హైస్కూల్ నందు కాంప్లెక్స్ పరిధిలోని ప్రాథమిక స్థాయి ఉపాధ్యాయులకు స్కూల్ కాంప్లెక్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా స్కూల్ కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు కోట కనకయ్య మాట్లాడుతూ.. విద్యాశాఖ కార్యదర్శి డాక్టర్ యోగితా రాణా గురువారం ఖమ్మంలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో తెలిపిన వివరాల ప్రకారం.. పాఠశాలలో ఉపాధ్యాయుల బోధన పద్ధతులు మెరుగ్గా ఉండాలని, పాఠశాల గోడలపై అవసరమైన చార్టులు అమర్చాలని, కిచెన్ షెడ్, కిచెన్ గార్డెన్, టాయిలెట్స్,వాటర్ టాప్స్ శుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. యుడైస్, ఎఫ్ఆర్ఎస్,అపార్, అడ్మిషన్స్ వివరాలు 100 శాతం అప్డేట్ చేయాలని, ఎండిఎం,స్టాక్,అటెండెన్స్, అడ్మిషన్ రిజిస్టర్లు అప్డేట్ చేయాలని సూచించారు. ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు టీచర్స్ డైరీ మెయింటైన్ చేయాలని తెలిపారు. ఉపాధ్యాయులు అంకిత భావం, వృత్తినిబద్ధతతో పనిచేసి విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దాలని,చదువులో వెనుకబడిన విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కోట కనకయ్య ఉపాధ్యాయులకు సూచించారు.ఈ సందర్భంగా ఆర్పీలు వట్నాల సత్యనారాయణ, రామారావు పాఠశాలలో గ్రంథాలయ నిర్వహణ గురించి ఉపాధ్యాయులకు వివరించారు. రంగాపురం ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, స్కూల్ కాంప్లెక్స్ అసిస్టెంట్ సెక్రటరి గోపాల శ్రీధర్,బేరువాడ, అన్నారం ప్రాథమికోన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు బీరం జనార్ధన్ రెడ్డి, బత్తుల శ్రీధర్, సీఆర్పీ నేరెళ్ల పద్మ తోపాటు స్కూల్ కాంప్లెక్స్ పరిధిలోని వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇల్లు భూమి పూజ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరై ప్రొసీడింగ్ అందించిన

- పీసీసీ సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి
- నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి.



**తొలి అక్షరం/నెక్కొండ జూలై 25:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలం పత్తిపాక గ్రామానికి చెందిన గంద్రకోట వెంకన్న ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారుడి భూమి పూజ కార్యక్రమానికి హాజరై ప్రొసీడింగ్ అందించిన, నర్సంపేట పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బక్కి అశోక్, డిసిసి ప్రధాన కార్యదర్శి పెండ్యాల హరిప్రసాద్,మండల ప్రధాన కార్యదర్శి కుసుమ చెన్నకేశవులు, నర్సంపేట కోర్టు ఏజీపీ బండి శివకుమార్, నెక్కొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈదునూరి సాయికృష్ణ,రామాలయ కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి,ఓబిసి సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు, మండల పార్టీ ఉపాధ్యక్షులు పోలిశెట్టి భాను, మండల వర్కింగ్ ప్రెసిడెంట్లు తిరుమల్ చౌహన్,మాధాటి శ్రీనివాస్, మండల కోశాధికారి కెవి సుబ్బారెడ్డి,నెక్కొండ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు రావుల మహిపాల్ రెడ్డి,బొమ్మెరబోయిన రమేశ్, దొడ్డ విజయ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సింగం ప్రశాంత్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ రావుల తిరుపతిరెడ్డి, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు గై లక్ష్మణ్, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు గరికపాటి హనుమంతరావు, కార్యదర్శులు అనుముల శ్రీధర్ రెడ్డి,కర్ర చెన్నారెడ్డి, చల్లా పాపిరెడ్డి,యూత్ కాంగ్రెస్ నెక్కొండ పట్టణ అధ్యక్షులు ముద్రబోయిన శ్రీకాంత్, పత్తిపాక గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఉసిల్లపాటి రాజు,గ్రామ బొల్లబోయిన సురేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న యాదాద్రి ఆపరేషన్ ముస్కాన్ పోలీస్ టీమ్




**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 25:** తెలంగాణ పోలీసు శాఖ వారు బాలకార్మికుల నిర్మూలన కోసం విస్తృతంగా నిర్వహిస్తున్న ఆపరేషన్ ముస్కాన్ లో బాగంగా యాదాద్రి డివిజన్ ముస్కాన్ పోలీస్ టీమ్ వారికి జూలై 17 న ఆలేరు మండలం మంతపురి గ్రామ శివారులో గల కోళ్ల ఫామ్లో పనిచేసే ఇతర రాష్ట్రాలకు చెందిన కార్మికుల నలుగురు పిల్లల్ని గుర్తించి మంతపురి ప్రాథమిక పాఠశాలలో చేర్పించారు. రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు (ఐపీఎస్) ఆదేశాల మేరకు యాదాద్రి డివిజన్ ముస్కాన్ టీమ్ ఇన్చార్జి ఎస్సై భనావత్ ఆనంద్ నాయక్ ఆధ్వర్యంలో శుక్రవారం రోజు ఆ చిన్నారులకు స్కూల్ బ్యాగ్స్,పెన్నులను పంపిణీ చేశారు.స్వంత ఖర్చులతో పిల్లలకు ఆ వస్తువులను అందజేసిన పోలీసు టీమ్ వారికి తల్లిదండ్రులు,పాఠశాల సిబ్బంది, గ్రామ ప్రజలు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పోలీస్ కానిస్టేబుల్స్ బండారి ప్రసాద్ ముదిరాజ్,రాజు నాయక్, రవితేజ,అశోక్,ఉమెన్ కానిస్టేబుల్ కృష్ణ, భవాని,పిల్లల సంక్షేమ శాఖ సిబ్బంది హరిబాబు, ఎన్జీవో అశ్విని,పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు,స్కూల్ పిల్లలు, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే మందుల సామేలుకి వినతిపత్రం అందజేత



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 25:** యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మండల కేంద్రంలో మోత్కూర్ మరియు అడ్డగూడూరు మండలాల లబ్ధిదారులు అందరూ కలసి తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలుని కలిసి దళిత బంధు నిధులను విడుదల చేయాలని మరియు మాకు గత ప్రభుత్వం ఏదైతే దళిత బందు పథకం కింద 2023 లో 3 లక్షల రూపాయలను జమ చేసింది. మిగిలిన 7 లక్షల రూపాయలను జమ చేసే నిధులు విడుదల చేసే సమయానికి ఎన్నికల కోడ్ దృష్ట్యా ఆగిపోయింది. వెంటనే ప్రభుత్వాలు మారడం దళిత బందు పథకం అకౌంట్ ఫ్రిజ్ లో ఉంది. దీనికి సంబంధించిన అధికారులను కలవడం జరిగింది. మీరు స్పందించి మమ్మల్ని ఆదుకోవాలని మనసారా కోరుకుంటున్నాం అని వినతిపత్రం అందజేయడం జరిగింది. ఎమ్మెల్యే సామేలు సానుకూలంగా స్పందించి మిమ్మల్ని అదుకుంటా వెంటనే మీ నిదులను విడుదల చేపించే బాధ్యత నాది సంబంధిత అధికారులతో మాట్లాడుతా అని హామీ ఇవ్వడం జరిగింది.దళిత బందు లబ్ధిదారులు అందరూ ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలపడం జరిగింది.ఈ కార్యక్రమంలో దళిత బంధు లబ్ధిదారులు ప్రతి ఒక్కరు అందరూ పాల్గొన్నారు.

# తిరుమల ల్యాబ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖ నాయకులు , గ్రామీణ వైద్యులు



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 25:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో తిరుమల ల్యాబ్ ని మండలంలోని ప్రముఖులు హాజరై ప్రారంభించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల పరిధిలోని అన్ని గ్రామాల ప్రజలు తిరుమల ల్యాబ్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు . తిరుమల ల్యాబ్ ఇంచార్జ్ తిరుమల్ , మధుకి శుభాకాంక్షలు తెలిపారు . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి , మాజీ సర్పంచ్ జెన్నాయికోడే నగేష్ , బిజెపి మండల అధ్యక్షులు గజరాజు కాశీనాథ్ , తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా , సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వంగ శ్రీనివాస్ , నాయకులు హనుమంత్ , సిద్ధులు , ఉప్పలయ్య , వెంకటేశ్వర్లు , అనిల్ , గ్రామీణ వైద్యులు రాజ్ కుమార్ , నాగరాజు , అచ్చయ్య, తదితరులు పాల్గొన్నారు .

# "మున్నూరుకాపు సంఘం రాష్ట్ర కార్యదర్శిగా కేసముద్రానికి చెందిన చందా గోపీ నియామకం"



**తొలి అక్షరం/కేసముద్రం జూలై 25:** వేములవాడశ్రీ రాజరాజేశ్వరి కన్వెన్షన్ హాల్ లోమున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ సర్దార్ పుట్టం పురుషోత్తం ఆధ్వర్యంలో నిర్వహించిన మున్నూరు కాపుల ఆత్మగౌరవ తొలి కార్యచరణ సమావేశంలో తెలంగాణ రాష్ట్రం మున్నుకాపు సంఘం నూతన రాష్ట్ర కార్యవర్గాన్ని నియమించారు.ఈ సందర్భంగా మహబూబాద్ జిల్లా కేసముద్రం మండల కేంద్రానికి చెందిన చందా గోపిని మున్నూరుకాపు సంఘం రెండవసారి రాష్ట్ర కార్యదర్శిగా నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ సర్దార్ పుట్టం పురుషోత్తం, నియామక పత్రం అందచేసారు.మున్నూరుకాపు సంఘం రాష్ట్ర కార్యదర్శిగా నియమితులైన సందర్భంగా చందా గోపి మాట్లాడుతూ తనను ఎన్నుకోవడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ రాష్ట్ర గౌరవాధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ,రాష్ట్ర అధ్యక్షులు శ్రీ సర్దార్ పుట్టం పురుషోత్తం, గాయత్రి గ్రానైట్స్ అధినేత వద్దిరాజు కిషన్ , మానుకోట జిల్లా అధ్య క్షుడు నీలం శ్రీనివాస్ , జిల్లా ముఖ్య సలహాదారు తుంపిళ్ల శ్రీనివాస్, జిల్లా ముఖ్య నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. మున్నూరు కాపు అభివృద్ధికి కృషి చేస్తానని ,తనను ఎన్నుకుని కులానికి మరింత సేవ చేసే అవకాశం కల్పించడాన్ని అదృష్టంగా భావిస్తున్నానని వివరించారు.

# విస్తారంగా కురుస్తున్న వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- బిఆర్ ఎస్ పార్టీ జిల్లా నాయకులు జడల యశిల్ గౌడ్



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 25:** రాష్ట్ర వ్యాప్తంగా కురుస్తున్న వర్షాలతో రైతులు , విద్యార్థులు , ప్రజలు అప్రమత్తంగా ఉండాలని బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా నాయకులు,ఆర్ ఎస్ కె ఫౌండేషన్ అధినేత జడల యశిల్ గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు చెరువులు, వాగులు,నాళాలు, డ్రైనేజీలు పొంగిపొర్లె ప్రమాదం ఉందని, అలాగే ఈదురుగాలుల వలన చెట్లు, విద్యుత్ స్తంభాలు, విద్యుత్ తీగల పట్ల జాగ్రత్తగా ఉండాలని, శిథిలావస్థలో ఉన్న గృహాలలో ఉంటున్న వారు అప్రమత్తంగా ఉండాలని,లోతట్టు ప్రాంతాలకు దూరంగా ఉంటూ, జాగ్రత్తలు పాటించాలని విజ్ఞప్తి చేశారు. రైతులు విద్యార్థులు ప్రజలు ప్రభుత్వం అప్రమత్తంగా ఉండాలని కోరారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు, నాయకులు ప్రజలకు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంటూ సమస్యలను పరిష్కరించాలని కోరారు.

# కామ్రేడ్ రాజారావు(చాగంటి అంజన్న)కు విప్లవ జోహార్లు




**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 25:** పీడిత ప్రజల విముక్తి కోసం తన సొంత ఊరును (యాదగిరిగుట్ట మండలం సైదాపురం)వదిలి పార్టీ ఆదేశం మేరకు తూర్పుగోదావరి జిల్లాలో విప్లవోద్యమానికి అంకితమై పోరాడిన విప్లవ నాయకుడని వక్తలు కొనియాడారు. శుక్రవారం నాడు ఆలేరు రైల్వే గేట్ సీపీఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ కార్యాలయంలో కామ్రేడ్ రాజారావు 4 వ వర్ధంతి సభ జరిగింది. ముందుగా కామ్రేడ్ రాజారావు చిత్ర పటానికి పూలమాలతో నివాలులర్పించి ఘనంగా విప్లవ జోహార్లు తెలిపారు. సీపీఐ(ఎం.ఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో జరిగిన వర్ధంతి సభలో పాల్గొన్న అఖిల భారత రైతు కూలి సంఘం జిల్లా అధ్యక్ష ,కార్యదర్శులు కళ్లెపు అడవయ్య,బేజాడి కుమార్ మాట్లాడుతూ ఈ దేశంలో ప్రజలందరూ సమనత్వంతో జీవించాలని, అందరికి పని, కూడు, గూడు ఉండాలని, అంతిమంగా మనిషిని మనిషి దోచుకునే విధానం అంతం కావాలని,కొంత మందికే ఉపయోగపడుతున్న అసమానతలతో కూడుకున్న దోపిడీ సమాజాన్ని కూలదోసి సమతా మమతల సమానత్వంతో,సామాజిక న్యాయాన్ని అందించే నూతన ప్రజాస్వామిక విప్లవంను సాధించడానికి కామ్రేడ్ రాజారావు క్రియాశీలక పాత్రను పోషించాడని అనారోగ్యంతో అమరులయ్యారని అన్నారు. కేంద్రంలో,రాష్ట్రంలో దోపిడీ పాలకవర్గాలు ప్రజల కోసం ఏమాత్రం ఆలోచించకుండా ప్రచార ఆర్భాటాలు చేస్తూ, ప్రజలను ఆకర్షించడానికి, తప్పుదోవ పట్టించేందుకు తాపత్రయపడుతున్నారని ప్రజా వ్యతిరేక విధానాలను యదేచ్చగా కొనసాగిస్తున్నారని అన్నారు.మోడీ బీ జే పీ ప్రభుత్వం కార్పోరేట్ సంస్థలకు నమ్మిన బంటుగా వ్యవహరిస్తూ వారికి దేశ సంపదను దోచిపెడుతుందని, ఈ విధానాలను వ్యతిరేకిస్తున్న ఆదివాసీలను, మావోయిస్టులను, ప్రజలను కాల్చి చంపుతున్నదని ఆరోపించారు.ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు పద్మ సుదర్శన్, జిల్లా నాయకులు పంజాల మురళి, కట్టా సమరసింహారెడ్డి మాజీ సర్పంచ్ , గడ్డం మంకయ్య, సుంచు రాములు, ఇక్కిరి బీరయ్య, మామిడాల మధు, తదితరులు పాల్గొన్నారు.

# లావణ్య ఐ'కేర్ హాస్పిటల్, ఆప్టికల్స్ ప్రారంభోత్సవం

- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పబ్బు రాజు గౌడ్ చేతుల మీదుగా ప్రారంభం



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 25:** యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని చిన్నకొండూరు రోడ్డులో లావణ్య ఐ'కేర్ హాస్పిటల్ మరియు ఆప్టికల్స్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పబ్బు రాజ్ గౌడ్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కాటంరాజు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు బోయ దేవేందర్, మున్సిపల్ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మోగుదాల రమేష్ గౌడ్, మాజీ కౌన్సిలర్ కంశెట్టి భాస్కర్ గుప్తా, శైలజ, మాజీ సర్పంచ్ బక్క శ్రీనాథ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాచకొండ భార్గవ్, వీరమల్ల సత్తయ్య, ల్యాబ్ టెక్నీషియన్ శివ, చుక్క సుదర్శన్, కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన పీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి

- పీసీసీ సభ్యులు పెండెం రామానంద్



**తొలి అక్షరం/నెక్కొండ జూలై 25:** వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణానికి చెందిన ఎన్ ఎస్ యు ఐ నర్సంపేట పట్టణ అధ్యక్షులు కటారి ఉత్తమ్ కుమార్ – దీవెన ల వివాహ రిసెప్షన్ కు ముఖ్య అతిథులుగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి , టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్ ,ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్నాటి పార్వతమ్మ, నెక్కొండ మండల కాంగ్రెస్ అధ్యక్షులు బక్కి అశోక్, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్, నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపెల్లి సందీప్, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసి రవికుమార్, నెక్కొండ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ లౌడియా తిరుపతి, నర్సంపేట కోర్టు ఏజీపీ అడ్వకేట్ బండి శివ కుమార్, నెక్కొండ మార్కెట్ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి, నెక్కొండ మండల కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ రావుల తిరుపతి రెడ్డి, నర్సంపేట నియోజకవర్గ ప్రచార కార్యదర్శి మైదం రాకేష్, నర్సంపేట పట్టణ కాంగ్రెస్ ప్రచార కార్యదర్శి బిట్ల మనోహర్,నర్సంపేట పట్టణ ఐ ఎన్ టి యు సి అధ్యక్షులు కంచు రవి, దండెం రతన్ కుమార్, పున్నం రాజు, పాల్గొన్నారు.

# పుట్టినరోజు వేడుకకి హాజరై ఆర్యా యాదవ్‌నీ ఆశీర్వదించిన

- నర్సంపేట పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి
- మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి



**తొలి అక్షరం/నెక్కొండ జూలై 25:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలం సీతారాంపురం గ్రామానికి చెందిన జక్కుల వర్షిని–నాగరాజు ల దంపతుల కుమారుడు ఆర్య యాదవ్ పుట్టినరోజు వేడుకకి హాజరై చిన్నారుడిని ఆశీర్వదించిన నర్సంపేట పిసిసి సభ్యులు రెడ్డి రంజిత్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డి సి సి ప్రధాన కార్యదర్శి పెండ్యాల హరిప్రసాద్,నర్సంపేట కోర్టు ఏసిపి అడ్వకేట్ బండి శివకుమార్,మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ లౌడీయ తిరుమల్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి,సోషల్ మీడియా కోఆర్డినేటర్ తిరుపతిరెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి బోడ ప్రవీణ్,గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కట్కూరి కొండల్ రెడ్డి, కోల వెంకన్న, సురేందర్,కత్తుల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# మొక్కలు నాటండి పర్యావరణాన్ని కాపాడండి

- ఆర్.వెంకట నాగ సంతోష్ సెల్స్ ఆఫీసర్




**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 25:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని మానిక్య నిలయ ఇండేన్ గ్యాస్ ఏజెన్సీ ఆవరణలో ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ సేల్స్ ఆఫీసర్ ఆర్ వెంకట నాగ సంతోష్ మొక్కలు నాటారు.ఈ సందర్భంగా సంతోష్ మాట్లాడుతూ అన్ని ఏజెన్సీ ఆవరణలలో మొక్కలు నాటాలని పర్యావరణాన్ని కాపాడాలని పిలుపునిచ్చారు. వంట గ్యాస్ భద్రతా నియామాలపై సూచనలు ఇచ్చారు. ప్రతి ఏజెన్సీలలో భద్రతా నియమాలు ప్రచారం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిబ్యూటర్ ప్రతికంఠం దుష్యంత్ రాజు,మాజీ జడ్పీటీసీ పూర్ణ చందర్ రాజు, మేనేజర్ మురళీ, దివ్య, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

# ఆలేరు ప్రజలకు విజ్ఞప్తి చేసిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 25:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నారు ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో, ప్రతి ఒక్కరు ఇంట్లోనే ఉండాలి, అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే బయటకు వెళ్లండి. వాగులు పొంగే ప్రమాదం ఉంది. చెట్లు, విద్యుత్ స్తంభాలు, లోతట్టు ప్రాంతాలకు దూరంగా ఉండండి. ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ కార్యకర్తలు ప్రజలకు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండి, సహాయ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలి. ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య.

# జన్మదిన వేడుకల్లో పాల్గొన్న నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

**తొలి అక్షరం/రామన్నపేట జూలై 25:** రామన్నపేట మండలం నిర్నేముల గ్రామానికి చెందిన నోముల ప్రవీణ్ జన్మదినం సందర్భంగా శాలువాతో సత్కరించి కేకు కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసిన., ఎమ్మెల్యే వేముల వీరేశం ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆవుల నరసింహ చల్ల సత్య ప్రకాష్ పెరుమాండ్ల నవీన్ నోముల చిరంజీవి నోముల విష్ణు నోముల కృష్ణసామాజిక కార్యకర్త నోముల యాదగిరి పాల్గొన్నారు



## లయన్ మదన్ మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు



**తొలి అక్షరం/షాద్ నగర్, జులై 25:** లయన్స్ క్లబ్ అఫ్ షాద్ నగర్ సేవా సంకల్ప్ ఆధ్వర్యంలో షాద్ నగర్ పట్టణ గ్రేడ్ -1 గ్రంథాలయం చైర్మన్ , లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్ లయన్ మదన్ మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా క్లబ్ అధ్యక్షులు లయన్ రవికుమార్ ఆధ్వర్యంలో క్లబ్ సభ్యుల సమక్షంలో కేకును కట్ చేసి అనంతరం మొక్కలు నాటినారు. తదుపరి రోడ్డు పక్కన ఉండే చిరు వ్యాపారులకు గొడుగులను అందచేయడం జరిగినది. లయన్ సభ్యులు రామకృష్ణ రెడ్డి, లక్ష్మిపతి రెడ్డి, నర్సింహా రెడ్డి, హరీశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

## కుల గణన డబ్బులు ఇప్పించండి సార్

**- మండల ఉపాధ్యాయులు**

**- డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రనాయక్ వినతిపత్రం**




**తొలి అక్షరం/నర్సింహులపేట, జులై. 25:** మండలంలోని వివిధ గ్రామాలలో కులగణన చేపట్టిన ఉపాధ్యాయులకు నేటివరకు కులగణన చేపట్టిన డబ్బులు చెల్లించలేదని ఇప్పటికైనా మాకు మా డ్యూటీతో పాటు అదనంగా డ్యూటీ చేశామని తమ ఆవేదన వ్యక్తం చేస్తూ శుక్రవారం శ్రీ వేంకటేశ్వర ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి విచ్చేసిన డోర్నకల్ ఎమ్మెల్యే రాంచంద్రు నాయక్ కు పీ ఆర్ టి యూ మండల అధ్యక్షులు ఎర్ర పూర్ణ చందర్, కార్యదర్శి కొండ సంజీవ. ఈ కార్యక్రమంలో వెంకట్ రెడ్డి. తో పాటు మరియు ఉపాధ్యాలు వినతిపత్రం శుక్రవారం అందజేశారు.

## ఈత మొక్కలు నాటిన ఎక్సైజ్ అధికారులు




**తొలి అక్షరం/పాపన్నపేట జులై 25:** వనమహోత్సవంలో భాగంగా పాపన్నపేట మండల పరిధిలోని కొడపాకలో శుక్రవారం ఎక్సైజ్ అధికారులు ఈత మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ సిఐ నాగేశ్వరరావు మాట్లాడుతూ.. ప్రజలకు కల్తీ లేకుండా స్వచ్ఛమైన కల్లును అందించాలంటే కల్లు గీత కార్మికులు ఈత మొక్కలు నాటడం ద్వారానే సాధ్యమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్ఐ మాన్ సింగ్, కానిస్టేబుళ్లు వెంకటేశం, నరేష్, వేణు, సురేష్ తో పాటు కళ్ళు గీత కార్మికులు సంతోష్ గౌడ్, విఠల్ గౌడ్, సాయాగౌడ్, సంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## షాద్‌నగర్ పటేల్ రోడ్డులో సీసీ రోడ్డుల నిర్మాణాన్ని పరిశీలించిన నాయకులు



**తొలి అక్షరం/షాద్ నగర్,జులై 25:** రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ పట్టణంలోని 21వ వార్డులో పటేల్ రోడ్డునుంచి చటన్‌పల్లి రైల్వే గేట్ వరకు నిర్మిస్తున్న సీసీ రోడ్డుల పనులను శుక్రవారం స్థానిక నాయకులు పరిశీలించారు. అభివృద్ధి పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, త్వరితగతిన పూర్తి చేయాలని వారు అధికారులకు కాంట్రాక్టర్ కు సూచించారు.నేతలు మాట్లాడుతూ ు "పౌరులకు మెరుగైన రోడ్డు సదుపాయాలు కల్పించేందుకు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ గారి సహకారంతో ఈ అభివృద్ధి చర్యలు చేపట్టాం. నిర్మాణంలో మేటి ప్రమాణాలు పాటించడం ద్వారా ప్రజలకు ఉపయోగపడే విధంగా పనులు కొనసాగుతున్నాయి" అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు కొంకళ్ళ చెన్నయ్య, సీనియర్ నాయకుడు అగ్గనూర్ బస్వం, మాజీ వార్డు సభ్యురాలు శ్రీమతి భారతమ్మ, చందులాల్, శేఖరప్ప శంకర్, నందు, నీరటి వాసు తదితరులు పాల్గొన్నారు.ప్రజల భాగస్వామ్యం, నాయకుల పర్యవేక్షణతో అభివృద్ధి పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయి.

# ప్రతి పేదవాడి కల చిరకాలవాంఛ ఇందిరమ్మ ఇల్లు

**• కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పేద ప్రజల ప్రజా ప్రభుత్వం**
**• మొదటి విడతగా ఒక లక్ష రూ.లబ్ధిదారులకు విడుదల • గుండెపుడి గ్రామానికి 43 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు • ఇందిరమ్మ ఇండ్లు వచ్చినవారు త్వరగా ఇంటి నిర్మాణం చేపట్టాలి**
**• మాజీ ఎంపిటిసి సురబోయిన ఉప్పలయ్య**





**తొలి అక్షరం/మరిపెడ జులై 25:** మహబూబాద్ జిల్లా మరిపెడ మండలం గుండెపూడి గ్రామం లో ఇందిరమ్మ ఇండ్ల పూజ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరు అయిన కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు మాజీ ఎంపిటిసి సురబోయిన ఉప్పలయ్య ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అంటేనే పేదల పక్షపాతి అన్నారు ప్రతి మనిషికి కొన్ని కోరికలు ఆశయాలు ఉంటాయి అన్నారు ఒక మంచి ఇల్లు కట్టుకోవాలి కుటుంబంతో సంతోషంగా ఉండాలి అనే కోరిక ప్రతి ఒక్కరిలోనూ ఉంటుంది అన్నారు మరి ముఖ్యంగా గ్రామంలో నివసించే పేదవారికి ఇల్లు కట్టాలి అనే తపన ఎక్కువగా ఉంటుంది కాబట్టి వాళ్లకి ప్రభుత్వాలు చేయూతనివ్వాలి కానీ గత పది సంవత్సరాలలో బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉంది డోర్నకల్ నియోజకవర్గంలో రెండుసార్లు రెడ్యానాయక్ ఎమ్మెల్యేగా ఉన్నారు. కొన్ని మండలాలకు ఊర్లకు ఏదో అరకోరా గా ఇండ్లు ఇచ్చారు తప్పించి నిజమైన లబ్ధిదారుడికి పేదవాడికి నేరుగా లాభం జరగలేదు గుండెపుడి గ్రామానికి ఒక్కటి అంటే ఒక్కటి కూడా ఇల్లు ఇవ్వలేదు అని గుర్తు చేశారు కానీ మా కాంగ్రెస్ ప్రభుత్వం గెలిచిన సంవత్సర కాలంలోనే అనేక సంక్షేమ పథకాలను నేరుగా పేద ప్రజలకే అందించాం అన్నారు వాటిలో ముఖ్యంగా మహిళలకి ఉచిత బస్సు సౌకర్యం రైతులకి రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేసాం ప్రతి ఇంట్లో 200 యూనిట్ల వరకు ఫ్రీ కరెంట్ ను అందిస్తున్నాం అన్నారు అలాగే రైతుల దగ్గర నుండి వడ్లుకొని క్వింటాకు నేరుగా రైతులకు అదనంగా 500 రూపాయల బోనస్ ను కూడా వేస్తున్నాం అన్నారు గ్యాస్ సబ్సిడీ రైతులకు రైతుబంధు కొత్త రేషన్ కార్డులు మరియు నూతన ఉద్యోగ నియామకాలు అలాగే రాష్ట్రవ్యాప్తంగా ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ కార్యక్రమాలు బ్రహ్మాండంగా చేపడుతున్నాం అన్నారు మొత్తంగా డోర్నకల్ నియోజకవర్గం లో 3500 ఇండ్లు మంజూరు కాగా దాంట్లో మరిపెడ మండలం గుండెపుడి గ్రామానికి 43 ఇండ్లు మంజూరు కావడం చాలా సంతోషంగా ఉంది అన్నారు అది మా ప్రియతమ నాయకుడు ప్రస్తుత డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ శాసన సభ ఉప సభపతి రామచంద్రనాయక్ చొరవతో తీసుకురావడం జరిగింది అన్నారు ఈ ఇండ్లు గత ప్రభుత్వంలో లాగా లీడర్లకు పార్టీ కార్యకర్తలకు కాకుండా అసలైన నిజమైన లబ్ధిదారులను ఎంపిక చేసి మరి ప్రతి పేదవాడికి ఇల్లు అందిస్తున్నాం అన్నారు ఇందిరమ్మ ఇండ్లు కట్టిన వారికి మొదటి దఫా గా లక్ష రూపాయలు విడుదల కావడం ఆనందదాయకం అన్నారు మిగతా వారు కూడా త్వరగా ఇల్లు మొదలు పెట్టాలి అని అన్నారు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట తప్పదు మిగతా పథకాలు కూడా ఒక్కొక్కటిగా అమలు చేస్తాం ఇందిరమ్మ ఇండ్లు రానివారు దిగులు చెందాల్సిన పనిలేదు ఇందిరమ్మ ఇండ్లు అనేది నిరంతర ప్రక్రియ అన్నారు ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ లబ్ధిదారులు ఆడెపు లింగయ్య వీరన్న కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

# నిరుపేదలకు ఆకలి తీర్చేది కాంగ్రెస్ పార్టీ

**• ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవన నిర్మాణం**
**• నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్ర నాయక్**





**తొలి అక్షరం/నరసింహుల పేట జులై 25:** నరసింహులపేట మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవన నిర్మాణం. కోటి 43 లక్షలు ఆర్టీసీ బస్సు మహబూబాబాద్ నుండి తొర్రూర్ వరకు బస్సును ప్రారంభించిన ఎమ్మెల్యే రామచంద్రనాయక్శ్రీ వెంకటేశ్వర ఫంక్షన్ హాల్‌లో నూతన ఆహార భద్రత రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్, డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ రామచంద్ర నాయక్ ముఖ్య అతిథిగా హాజరై, అర్హులైన లబ్దిదారులకు రేషన్ కార్డులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, డోర్నకల్ నియోజకవర్గంలోని కొన్ని వేలకోట్ల రూపాయలు అభివృద్ధి చేశారని అన్నారు గత ప్రభుత్వంలో డోర్నకల్ నియోజకవర్గంలో ఇసుక బెల్లం గంజాయి గుడుంబా ఈ దందాలు చేశారని ఆయన అన్నారు మండల కేంద్రంలోని అన్ని గ్రామాలలో నూతన సుమారు 1000 రేషన్ కార్డులు పంపిణీ చేశారు ప్రతి పేదవారికి ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని చెప్పారు మహిళలకు ఉచిత బస్సు గ్యాస్ 500 రైతులకు బోనస్ 500 కల్యాణ లక్ష్మి తో పాటు కాంగ్రెస్ ప్రభుత్వం తో సాధ్యం అని అన్నారుతెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ, పేదల పక్షాన నిలుస్తూ వారి జీవితాల్లో మార్పు తీసుకురావడమే లక్ష్యంగా నూతన రేషన్ కార్డుల పంపిణీ ప్రారంభించింది. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ ప్రకారం, అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు అందే వరకు ఈ ప్రక్రియ కొనసాగుతుంది," అని తెలిపారు.అయితే గతంలో BRS పార్టీ పాలనలో పేదల పట్ల తీవ్ర అన్యాయం జరిగిందని,10 సంవత్సరాలుగా ఒక్క కొత్త రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని ధ్వజమెత్తారు. "పేదలు ఎన్నిసార్లు మొర పెట్టినా ప్రభుత్వం స్పందించలేదు. కానీ ఇప్పుడున్న ప్రజాపాలనలో సీఎం రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో ప్రభుత్వం పేదల కష్టాలను గమనించి, వారికి సహాయం చేయడమే లక్ష్యంగా పనిచేస్తోంది," అని పేర్కొన్నారు.పార్టీలకతీతంగా, కులాలకు అతీతంగా అర్హులైన వారికి రేషన్ కార్డులు మంజూరు చేయడంపై సంతోషం వ్యక్తం చేశారు."గతంలో ఇచ్చిన దొడ్డు బియ్యం దళారుల చేతుల్లోకి వెళ్ళే పరిస్థితిని తలచుకుంటే, నేడు ప్రతి పైసా నిజమైన లబ్ధిదారుని చేరేలా చూస్తోంది కాంగ్రెస్ ప్రభుత్వం. ఆహార భద్రతతో పాటు, సన్న బియ్యం అందించడమే ప్రభుత్వ సంకల్పానికి నిదర్శనం, అని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు రమేష్. మరి పేడబ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజశేఖర్. ప్రధాన కార్యదర్శి రమేష్. ఎస్టీ సెల్ అధ్యక్షులు దసురునాయక్. గ్రామ పార్టీ అధ్యక్షులు రామకృష్ణ. మండల యూత్ అధ్యక్షులు శ్రీకాంత్. డోర్నకల్ యూత్ ప్రధాన కార్యదర్శి రేఖ అనిల్. సోషల్ మీడియా మండల అధ్యక్షులు సతీష్. నాయకులు తోట సురేష్. జిల్లా ప్రధాన కార్యదర్శి బొబ్బ సోమిరెడ్డి. అల్వాల శ్రీనివాస్. రజినీకాంత్ రెడ్డి. రవీందర్ రెడ్డి. ఎండి మహబూబ్ఖాన్. బీసీ సెల్ మండల అధ్యక్షులు వెంకన్న. కాషా యాకయ్య. మండల స్థాయి కాంగ్రెస్ నాయకులు, మాజి ప్రజా ప్రతినిధులు, అధికారులు, స్థానిక తాసిల్దార్ రమేష్ బాబు. ఎంపీడీవో రాధిక. హౌసింగ్ ఏఇ. హేమ. విద్యుత్ శాఎఇ. పాండు.తో పాటు వివిధ శాఖల అధికారులు కార్యకర్తలు తో పాటు తదితరులుపాల్గొన్నారు.

# ఉద్యమాల ఉపాధ్యాయులు ఉసాకు ఘణనివాళి

**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 25:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పుల్లాయిగూడెం శుక్రవారం రోజున ఉసాపై ప్రేమతో ఆయన సహచరులు పుల్లాయిగూడెంలోని ఉ.సా స్థూపం వద్ద ఉ సా చిత్ర పటాన్ని పూల మాలలతో అలంకరించి ఉద్యమ జోహార్లు అర్పించటం జరిగింది.ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎం ఎల్) మాస్ లైన్ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కామ్రేడ్ గడ్డం సదానందం, సామాజిక ఉద్యమల నేత ఈ సందర్భంగా గడ్డం సదానందం సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాట్లాడుతూ ఈ ప్రాంతంలో ఉ.సా కమ్యూనిస్టు విప్లవ కారుడిగా అనేక ప్రజా సమస్యలపై, ముఖ్యంగా రైతాంగ సమస్యల పరిష్కారానికి కృషి చేసారని తెలిపారు. కరెంట్ సమస్యపై,సాగునీటి కోసం వేలాది ఎడ్లబండ్లతో జరిపిన ప్రజా ఆందోళనకు ప్రభుత్వం దిగి వచ్చిందని గుర్తు చేశారు. చుట్టు ప్రక్కల గ్రామాలన్నింటా ఉ.సా సుపరిచితుడని తమ ప్రియతమ ఉద్యమ నేతను కోల్పోయమనీ ఉ.సా తమ కోసం చేసిన పోరాటాలనూ కొనయాడుతున్నారని అన్నారు. నక్సల్బరీ ప్రవంతి రివిజనిజంతో పాటు, బ్రాహ్మణిజంతో పోరాడినంత సీరియస్ గా పోరాడక పోవడం వలననే కులం సమస్య అలానే ఉందని ఉ.సా. చెప్పే వారని తెలిపారు.నేడు మనం ముస్లీంలను, క్రైస్థవులను దళితులను తగినంతగా కలుపుకు పోలేక పోతున్నా మన్నామని చెపుతూ ఉండే వారని అన్నారు. కలుపుక పోవడం అనేది వర్గపోరాటం నుండి ప్రక్కకు పోవటం కాదనే విషయాన్ని మొదట గుర్తించా లని, దళితుల మీద జరిగే దాడులకు ఒక వ్యూహం ఉందని అది అవర్ణ వ్యతిరేక సవర్ణ వ్యూహంలో భాగంగా ఈ దేశంలో కేంద్రంలో అధికారంలోకి వచ్చిన బిజెపి ఆర్ఎస్ఎస్ హిందూ ఫాసిజంను నెలకొల్పుతున్నాయని నిరంతరం వివరించే వారని గుర్తుచేశారు. హిందు ఫాసిజాన్ని ఓడించాలంటే మొదట సామాజికంగా సవర్ణ ఫాసిజాన్ని ఓడించాలని తెలిపారని,




అంబేద్కర్ మహ నీయుడు టూ ట్రాన్స్ఫర్ ది ఇండియన్ సొసైటీ ఈ సామాజిక వ్యవస్థను సామాజిక పరివర్తనలోకి తీసుకు రావాలని ఏనాడో చెప్పాడని తెలిపిన ఉ.సా మన నుండి దూరమై అప్పుడే అయిదేండ్లు అయ్యాయని ఆవేదన వ్యక్తం చేసారు.కొత్తగట్టు మల్లన్న మాట్లాడుతూ ఉద్యమాల ఉపాధ్యాయుడైన ఉ.సా దేశంలోఉన్న కుల వ్యవస్థను ఎత్తి చూపి, దానిని తుది ముట్టించందే విప్లవం విజయవంతం కాదని స్పష్టంగా చెప్పారని అన్నారు. అందుకు తగిన సిద్ధాంతాన్ని, కార్యచరణను ఎన్నుకొని పనిచేస్తున్న క్రమంలో ఎన్నో ఆటు పోటులను, అవమానాలను ఎదుర్కొ న్నారని తెలిపారు. ఉ.సా ఒక లెజెండ్ అని కీర్తించారు. ఉ.సా కమ్యూనిస్టు విప్లవ కారుల కుల-వర్గ జమిలి పోరాట సిద్ధాంత కర్త ఆర్గానిక్ ఇంటలెక్చు వల్, సోషల్ యాక్టివిస్ట్, మార్క్స్ పూలే అంబేద్కర్ సిద్ధాంతాలను కల గలిపిన విప్లవ మేధావని పేర్కొన్నారు. అందుకే ఉ.సా ను ఇండియన్ గ్రాంసీ అంటారని గుర్తు చేశారు. ఉ.సా ప్రత్యేకమైన ఆహార్యం, కంచులా మోగీ ఉపన్యాసం, అనితర సాధ్యం కానీ విశ్లేషణ, ఆయన ఆశయాలు, ఐడియాలజీ, దేశీయ ప్రాపంచిక దృక్పథం అన్నీ మన మధ్య సజీవంగా ఉన్నాయని.ఉ.సా ఆశయాలను కొనసాగించడమే ఆయనకు మనం అందించే నిజమైన నివాళులని అన్నారు. ఈ కార్యక్రమంలో జీడిమల్ల పెద్ద పిచ్చిరెడ్డి, చిన్న పిచ్చిరెడ్డి, బుచ్చిరెడ్డి, బండారు లక్ష్మారెడ్డి, జక్కుల క్రిష్ణ యాదవ్, ప్రవీణ్, కాసీం, తదితరులు పాల్గొన్నారు.

# ఆవుల సోమక్క మృతదేహానికి పూలమాల వేసి నివాళులు

- పీసీసీ సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి
- నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి



**తొలి అక్షరం/నెక్కొండ జులై 25:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలం రెడ్లవాడ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మాజీ ఎంపీపీ, పిఎసిఎస్ చైర్మన్ ఆవుల చంద్రయ్య తల్లి నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆవుల శ్రీనివాస్ వారి నానమ్మ అనారోగ్యంతో మృతిచెందగా మృతదేహం పై పూలమాల వేసి నివాళులర్పించిన నర్సంపేట పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బక్కి అశోక్, డిసిసి ప్రధాన కార్యదర్శి పెండ్యాల హరిప్రసాద్,మండల ప్రధాన కార్యదర్శి కుసుమ చెన్నకేశవులు, నర్సంపేట కోర్టు ఏజీపీ బండి శివకుమార్, నెక్కొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈదునూరి సాయికృష్ణ,రామాలయ కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి, ఓబిసి సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు, మండల పార్టీ ఉపాధ్యక్షులు పోలిశెట్టి భాను,మండల వర్కింగ్ ప్రెసిడెంట్లు తిరుమల్ చౌహాన్,మాధాటి శ్రీనివాస్, మండల కోశాధికారి, కెవి సుబ్బారెడ్డి,నెక్కొండ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు రావుల మహిపాల్ రెడ్డి,బొమ్మెరబోయిన రమేశ్ దొడ్డ విజయ్, దూదిమెట్ల కొమరయ్య యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సింగం ప్రశాంత్,సోషల్ మీడియా కోఆర్డినేటర్ రావుల తిరుపతిరెడ్డి, మహిళా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు రామారపు శిరీష –రాము,కిసాన్ సెల్ మండల అధ్యక్షులు గై లక్ష్మణ్, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు గరికపాటి హనుమంతరావు, కార్యదర్శులు అనుముల శ్రీధర్ రెడ్డి, కర్ర చెన్నారెడ్డి,చల్లా పాపిరెడ్డి,యూత్ కాంగ్రెస్ నెక్కొండ పట్టణ అధ్యక్షులు ముద్రబోయిన శ్రీకాంత్, రావుల రాజు, బాదావత్ బాలాజీ, దూదిమెట్ల రాజు, బండి యాదగిరి, బర్ల వీరభద్రం మాజీ ఎంపీటీసీలు రవి, శంకర్ నాయక్ సుంకర బోయిన రాజశేఖర్,బాదావత్ సూర్య బానోతు చిన్న,గొలుసు రమేష్ సింగారపు యాకయ్య,బాదావత్ సోమ,బుక్య జనార్ధన్,ఉసిల్లపాటి రాజు, బొల్లబోయిన సురేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

- కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక కార్యకలాపాలను ప్రజల్లోకి కార్యకర్తలే తీసుకువెళ్లాలి
- కార్యకర్తలకు పిలుపునిచ్చిన బిజెపి జిల్లా అధ్యక్షుడు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్
- ఫరూక్ నగర్ మండలం స్థానిక సంస్థల ఎన్నికల కార్యశాల మండల అధ్యక్షులు పిట్టల సురేష్ ఆధ్వర్యంలో ఎన్నికల కార్యశాల
- ఎన్నికల కార్యశాలలో పాల్గొన్న భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి, అందే బాబయ్య





**తొలి అక్షరం/షాద్ నగర్, జులై 25:** గత అసెంబ్లీ ఎన్నికల కంటే పార్లమెంట్ ఎన్నికల్లో ఫరూక్ నగర్ మండలంలో ప్రజలు మోదీ గారి వైపు మొగ్గు చూపారని అన్నారు. త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధికంగా ఎంపిటిసి సీట్లు మరియు జెడ్పిటిసి సీట్లు కైవసం చేసుకునే విధంగా కష్టపడాలని కార్యకర్తలకు బిజెపి జిల్లా అధ్యక్షుడు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ పిలుపునిచ్చారు. ఫరూక్నగర్ మండలం స్థానిక సంస్థల ఎన్నికల కార్యశాల మండల అధ్యక్షులు పిట్టల సురేష్ ఆధ్వర్యంలో మండలంలోని మొలిగిద్ద గ్రామంలో ఠాగూర్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి జిల్లా అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఫరూఖ్ నగర్ మండల ప్రబారి పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి, అందె బాబయ్య లు పాల్గొనడం జరిగింది. కార్యకర్తలను ఉద్దేశించి రాజ్ భూపాల్ గౌడ్ మాట్లాడుతూ వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని బిజెపి జిల్లా అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ కార్యకర్తలకు సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ప్రజా వ్యతిరేక విధానాలను నాయకులు కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకెళ్లి చైతన్యవంతులను చేయాలని పిలుపునిచ్చారు.విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూఅదేవిధంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను గడపగడపకు తీసుకెళ్లి ప్రజలకు వివరించాలని కోరారు. ప్రజలు బిజెపి కి ఓట్లు వేయడానికి సిద్ధంగా ఉన్నారు కాబట్టి మనం సద్వినియోగపర్చుకోవాలని అన్నారు.అందె బాబయ్య మాట్లాడుతూరానున్న రోజుల్లో బిజెపి ప్రభుత్వమే కాబట్టి కష్టపడి పని చేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధిద్దాం అని అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో బిజెపి మండల ఇంచార్జి ఇస్నాతి శ్రీనివాస్, బీజేవైఎం నాయకులు వంశీకృష్ణ, వెంకనోళ్ల వెంకటేష్, లష్కర్ నాయక్, శ్యామ్ సుందర్ రెడ్డి, రఘు గౌడ్, మిద్దె గణేష్, వీట్యాల నర్సింహా, వెంకటేష్, నర్సిములు, ఆంజనేయులు, ప్రశాంత్ , రాజు నాయక్, దినేష్ మరియు పోలింగ్ బూత్ అధ్యక్షులు, శక్తి కేంద్ర ఇంచార్జి లు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల బాలికల పాఠశాలలో బాలికల సమస్యలపై అవగాహన సదస్సు



**తొలి అక్షరం/యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో, జూలై 25:** యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగుడూర్ మండలం పరిధిలోని మంగమ్మగూడెం గ్రామంలో గల తెలంగాణ గురుకుల బాలికల పాఠశాల నందు (తేదీ:-25-07-2025,)శుక్రవారం నాడు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ యాదాద్రి భువనగిరి జిల్లా వారి అదేశాలనుసారం మండల న్యాయ సేవా అధికార సంస్థ రామన్నపేట అధ్వర్యంలో జూలై మాసం షెడ్యూల్ లో భాగంగా పారా లీగల్ వాలంటీర్ అల్లే కల్పన, కోక సబిత, బత్తుల గణేష్, కానుగంటి శ్రీశైలం, కలిసి సందర్శించి ప్రిన్సిపాల్ బి.విజిన అధ్వర్యంలో అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. అక్కడ పాఠశాల ప్రాంగణం, వంటగది, మెను బోర్డు, మధ్యాహ్న భోజన సదుపాయం, వసతులు, తదితర విషయాలు పరిశీలించి, విద్యార్థులను వివరాలు అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ అవగాహన సదస్సులో బాల కార్మికుల చట్టాలు, గృహ హింస నిరోధక చట్టం, బాల్య వివాహాలు, విద్యాహక్కు చట్టం, పొక్సో చట్టం, మాదక ద్రవ్యాలు, డ్రగ్స్, చెడు వ్యసనాలు, తదితర అంశాలపై అవగాహన కల్పించడం జరిగింది.

# మెడికల్ కళాశాల విద్యార్థులకు వసతి గృహాలు పూర్తి చేయాలి





**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో జులై 25:** జిల్లాలోని నూతనంగా నిర్మించబడిన మెడికల్ కళాశాలలో వసతులు లేక గర్ల్స్, బాయ్స్ హాస్టల్ విద్యార్థులు గత కొంతకాలంగా చాలా ఇబ్బందులు పడుతున్నారు.అనే విషయం తెలుసుకున్న మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ పలుమార్లు మెడికల్ కళాశాల వసతి గృహాలను సందర్శించి మెడికల్ కళాశాల విద్యార్థులతో వారి సమస్యలను తెలుసుకున్నారు.ఎన్నో రోజుల నుండి ఎదురుచూస్తున్న బాయ్స్ ,గర్ల్స్ హాస్టల్లను వారం రోజుల్లో అందుబాటులోకి తీసుకొస్తానని విద్యార్థులకు హామీ ఇచ్చారు.హాస్టళ్లకు విద్యుత్ సరఫరా, మంచినీటి కనెక్షన్స్ పూర్తి చేసి వారం రోజుల్లో గర్ల్స్ బాయ్స్ హాస్టల్ కి విద్యార్థులను షిఫ్ట్ చేస్తామని మహబూబాబాద్ ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు, పట్టణ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, అధికారులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కొమ్మాయిగూడెం గ్రామంలో మంచినీటి, కుక్కల సమస్యలు నివారించాలి: డివైఎఫ్ఐ



**తొలి అక్షరం/రామన్నపేట జూలై 25:** కొమ్మయిగూడెం గ్రామంలో నెలకొన్న మనిషినీటి సమస్య, కుక్కల బెడదను నివారించాలని డివైఎఫ్ఐ మండల అధ్యక్షుడు శానకొండ రామచంద్రం అన్నారు. డివైఎఫ్ఐ కొమ్మాయిగూడెం గ్రామ శాఖ ఆధ్వర్యంలో స్థానిక పంచాయతీ కార్యదర్శికి వినతిపత్రం అందజేసి అనంతరం మాట్లాడుతూ గ్రామంలో నీటి ఎద్దడి నెలకొని ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ప్రభుత్వాధికారుల దృష్టి సాధించి నూతన బోర్ వేయించి గ్రామానికి మంచినీటిని అందించాలని, గ్రామంలో కుక్కల బెడద తీవ్రతరం కావడంతో పెద్దలు,చిన్నలు గాయాల పాలవుతున్నారని, గొర్రెలు,మేకలు,పశువులను గాయపరుస్తున్నాయని కుక్కల బెడదను నివారించడం కోసం చర్యలు చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ డివైఎఫ్ఐ గ్రామ అధ్యక్ష,కార్యదర్శులు జల్లెల మల్లేశం,ఆకిటి శ్రీను, కొండగడప చరణ్, గోలి ఉత్తేజ్ తదితరులు పాల్గొన్నారు.

# రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం


- చౌదరి గూడ మండల బిజెపి అధ్యక్షుడు ఎదిర రాజు ఆధ్వర్యంలో వర్క్ షాప్





**తొలి అక్షరం/చౌదరి గూడ, జులై 25:** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో భాజపా గెలుపునకు ప్రతి ఒక్కరూ కష్టపడి శ్రమించాలని, అత్యధిక సీట్లలో భాజపా గెలిచేందుకు నాయకులతో పాటు ప్రతి కార్యకర్త తీవ్రంగా శ్రమించాలని భాజప రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందే బాబయ్య, నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి అందరినీ కోరారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ కొరకు ఈ రోజు బిజెపి జిల్లేడు చౌదరిగూడ మండల వర్క్ షాప్ బిజెపి జిల్లేడు చౌదరిగూడ మండల అధ్యక్షులు ఎదిర రాజు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందే బాబయ్య, నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి, బిజెపి చేనేత విభాగం రాష్ట్ర కన్వీనర్ మచ్చ సుధాకర్ రావు, జిల్లా ఉపాధ్యక్షులు కమ్మరి బూపాల చారి, జిల్లా కార్యవర్గ సభ్య లు కోనేరు శ్రీనివాస్, జిల్లా కౌన్సిల్ సభ్యులు బొయ కుర్మయ్య పాల్గొన్నారు. మండలంలోని అన్ని గ్రామాల మండల సీనియర్ నాయకులు, స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ పోటిచేసి గెలవాలని కందూరి మనోహర్ రెడ్డి స్థానిక సంస్థల ఎన్నికల జిల్లేడు చౌదరిగూడ మండల ఇన్చార్జి, స్థానిక సంస్థల ఎన్నికల జిల్లేడు చౌదరిగూడ మండల ప్రభారి అందే బాబయ్య అందరిని కోరారు.


# శ్రీ చాముండేశ్వరి అమ్మవారికి 108 వెండి కలశాలతో అభిషేకం



**తొలి అక్షరం/ప్రొద్దుటూరు జులై 25:-** శ్రావణ మాసం మొదటి శుక్రవారం సందర్భంగా స్థానిక వైఎంఆర్ కాలనీలోని అవధూత దత్త పీఠం వారి సత్యనారాయణ స్వామి వారి ఆలయంలోని శ్రీ చాముండేశ్వరి అమ్మవారికి 108 వెండి కలశాలతో విశేషంగా పంచామృత అభిషేకం, అలంకరణ, పూజ, అర్చన, హారతులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

# హజ్ యాత్రకు వెళ్లి సంతోషంగా తిరిగి రండి

**- మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్ రెడ్డి**



**తొలి అక్షరం/రామాపురం జులై 25:-** హజ్ యాత్రకు వెళ్లి సంతోషంగా తిరిగి రండి అని లకెట్పల్లి మాజీ శాసనసభ్యులు గడికోట మోహన్ రెడ్డి అన్నారు రామాపురం మండలం హస్నాపురం గ్రామానికి చెందిన భాష ఆయన సతీమణి గులాబ్ జాన్ ఆజ్ యాత్రకు బయలుదేరుతున్న శుభ సందర్భంలో విందు లో పాల్గొని వారికి శుభాకాంక్షలు తెలియజేశారు ఆయన వెంట గ్రామస్తులు వైయస్ఆర్ సీపీ నాయకులు ఉన్నారు

# హై స్కూల్లో వాటర్ ప్లాంట్ ప్రారంభం



**తొలి అక్షరం/యాడికి జులై 25 :-** యాడికి మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మినరల్ వాటర్ ప్లాంటును ప్రారంభించిన టి.డి.పి. మండల కన్వీనర్ గొర్తి రుద్రమ నాయుడు, కార్యక్రమంలో హెచ్ఎం సీతారాం, ఉపాధ్యాయులు శ్రీనివాస్ యాదవ్, రవి, టిడిపి నాయకులు తాండ్ర విక్రం, మాయకుంట్ల నారాయణస్వామి, నీలకంఠారెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# వేరుశనగ యంత్రం నుండి కిందకు పడి కూలీలకు గాయాలు

**తొలి అక్షరం/బొమ్మనహాళ్ జూలై 25:-** ప్రమాదవశాత్తు వేరుశనగ యంత్రం మిషన్ నుండి కిందకు పడి, పదిమందికి గాయాలైన సంఘటన బొమ్మనహాళ్ మండలంలోని గోవిందవాడ,తారకాపురం,గ్రామాల మధ్య శుక్రవారం చోటు చేసుకుంది. గ్రామస్తులు,స్థానికులు తెలిపిన వివరాలు మేరకు,మండలంలోని గోవిందవాడ గ్రామానికి చెందిన వంద్రమ్మ,రామలింగ,గణేష్,శీనా, రామంజినేయులుతోపాటు మరో ఐదు మంది,వేరుశనగ యంత్రంలో వేసేందకు ట్రాక్టర్ ద్వారా వేరశనగ యంత్రం తీసుకోని వేళ్తున్నారు, వేరుశన యంత్రంపై ఇరువైపులా కూర్చున్నారు.ట్రాక్టర్ కు ఉన్న లింకు ఉన్న యంత్రం రాడు కట్ అయింది, దీంతో కూలీలు అందరు కిందపడ్డారు,కూలీలకు గాయాలు కావడంతో వెంటనే స్థానికులు ఉరవకొండ ఆసుపత్రికి తరలించారు,వీరిలో వంద్రమ్మ, రామలింగ,శీనా తదితరులు తీవ్రగాయాలు కావడంతో మేరుగైన చికిత్స కోసం అనంతపురం ఆసుపత్రికి తరలించారు. మరికొందరు స్వల్ప గాయాలతో బయటపడ్డారు,



# ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మన జీవితంలో ముఖ్య భాగం కాబోతుంది: ఎమ్మెల్సీ

**• జాతీయ సెమినార్‌కు డాక్టర్ సామ రవీందర్ రెడ్డి • ఎకానమీ ద ఇంపాక్ట్ అఫ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ గ్లోబల్ మార్కెట్స్ అనే అంశంపై జాతీయ సదస్సు • ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ పింగళి శ్రీపాల్ రెడ్డి**







**తొలి అక్షరం/షాద్ నగర్, జులై 25:** హనుమకొండలోని పింగళి ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఎకనామిక్స్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ డా.చంద్రమౌళి అధ్యక్షతన డిజిటల్ ఎకానమీ ద ఇంపాక్ట్ అఫ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ గ్లోబల్ మార్కెట్స్ అనే అంశంపై ప్రారంభమైన జాతీయ సదస్సు. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ పింగళి శ్రీపాల్ రెడ్డి.హనుమకొండలోని పింగళి మహిళా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈరోజు ప్రారంభమైన జాతీయ సెమినార్ కు షాద్నగర్ కు చెందిన డాక్టర్ సామ రవీందర్ రెడ్డి పరిశోధన పత్రం ఎంపిక . దేశంలోని వివిధ రాష్ట్రాల కు చెందిన పరిశోధకులు వారి వారి పత్రాలను మరియు దక్షిణాఫ్రికా నుంచి విదేశీ పరిశోధన అంశాలతో ఈరోజు, రేపు జరిగే జాతీయ సెమినార్. ఈ జాతీయ సెమినార్ లో దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి ,విదేశాల నుంచి పరిశోధకులు సమర్పించిన పత్రాలను సమర్పిస్తారు. అందులో భాగంగా షాద్ నగర్ కు చెందిన డాక్టర్ సామ రవీందర్ రెడ్డి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ ఇట్స్ సోషల్ ఎకనామిక్ ఇంపాక్ట్ ఆన్ ద ఫ్యూచర్ వర్క్ అనే పరిశోధన పత్రం కూడా ఎంపికైంది. ఈ జాతీయ సదస్సు పరంబుచ్చవంలో ఎమ్మెల్సీ పింగళి శ్రీ పాల్ రెడ్డి మాట్లాడుతూ డిగ్రీ కళాశాల స్థాయిలలో ఇలాంటి జాతీయ సెమినార్ పెట్టడం విద్యార్థులకు వారి యొక్క మేధో సంపత్తికి ప్రోత్సాహం ఇచ్చినట్టు అవుతుందని, మనిషి జీవితంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ చాలా ముఖ్యంగా భాగం అయిపోతుందని దీనిపట్ల ప్రమాదంగా ఉండాలని దీన్ని మంచికి వాడుకుంటే భవిష్యత్ బాగుంటుందని పేర్కొన్నాడు. కళాశాల ప్రిన్సిపల్ డా,చంద్రమౌళి మాట్లాడుతూ ప్రస్తుత తరానికి కంప్యూటర్లు ఎంత ముఖ్యమైనవో రాబోయే తరానికి ఏఐ కూడా అలాగే మారుతుందని దానివల్ల డిజిటలీకరణ ఎక్కువవుతుందని పేర్కొన్నాడు.జాతీయ సెమినార్ కు సంబంధించిన సావనీర్ ను విడుదల చేయడం జరిగింది. డాక్టర్ సామ రవీందర్ రెడ్డి తన పరిశోధన పత్రం ఐన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా వ్యవసాయ రంగంలో , పరిశ్రమంగంలో, సేవ రంగంలో ఉద్యోగాలలో హెచ్చుతగ్గులు అయ్యే అవకాశం ఉందని ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కు అలవాటు కాకపోతే ఉద్యోగాలు కోల్పోస్తుందని పేర్కొన్నారు. ఈరోజు జాతీయ సదస్సు ప్రారంభోత్సవంలో ప్రొఫెసర్ కృష్ణారెడ్డి, డా. పద్మ వివిధ రాష్ట్రాల పరిశోధకులు కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆకస్మిక తనిఖీలు చేసిన జిల్లా పరిపాలన అధికారి

**అంగన్వాడీ కేంద్రం, ప్రాథమిక, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఎంపీడీవో కార్యాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన: జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్**





**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో జూలై 25:** చిన్న గూడూరు మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయాన్ని సందర్శించారు, సిబ్బంది హాజరు వివరాలు పరిశీలించి రికార్డులను తనిఖీచేశారు,అనంతరం అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి పిల్లలకు సిద్ధం చేస్తున్న ఆహారాన్ని స్వయంగా పరిశీలించారు, ప్రభుత్వం సూచించిన ప్రకారం చిన్న పిల్లలకు పౌష్టిక ఆహారం అందించాలని, షెడ్యూల్ ప్రకారం డైట్ మెనూ పక్కగా పాటించాలని అన్నారు,చిన్నపిల్లలకు అర్థమయ్యే రీతిలో రైమ్స్ విద్య బోధనలు అందించాలని సూచించారు,ప్రాథమిక, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థుల యొక్క అభ్యసన సామర్ధ్యాలను స్వయంగా పరిశీలించారు,పిల్లలకి కావలసిన అన్ని సౌకర్యాలు కల్పిస్తూ డైట్ మెనూ పక్కా పాటించాలని అన్నారు, ప్రభుత్వం కల్పిస్తున్న ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, డిజిటల్ తరగతుల ద్వారా అత్యుత్తమ బోధనలు అందించాలని ఆయన ఉపాధ్యాయులను ఆదేశించారు, పరిసరాలలో నిత్యం పరిశుభ్రంగా ఉంచుకుంటూ సాలిటేషన్ నిర్వహించాలని సూచించారు, స్వచ్ఛమైన త్రాగునీరు అందించాలని తెలిపారు,ప్రభుత్వం పిల్లలకు కల్పించే ఎడ్యుకేషనల్, హెల్త్, న్యూట్రిషన్, సానిటేషన్ తదితర అంశాలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించడం జరిగింది అన్నారు,ఇప్పటికే ప్రతి ఒక్కరూ జిల్లా స్థాయి అధికారి వారికి కేటాయించిన ప్రదేశాలలో వసతి గృహాలను పాఠశాలలను తనిఖీచేస్తున్నారని,విద్యాసంస్థలలో చదువుతున్న పిల్లలకు మానసిక ఆరోగ్య స్థితిగతులను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని సూచించారు,

# జిల్లాలో మమ్మురంగా ఫర్టిలైజర్స్ షాపుల తనిఖీలు

**• యూరియా ఫర్టిలైజర్స్ అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు • స్టాక్ ఉన్న విక్రయించకుంటే లైసెన్సుల రద్దు**





**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో జూలై 25:** శుక్రవారం జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా( 18 )మండలాలలో ఉన్నటువంటి ఫర్టిలైజర్స్, సీడ్స్, ఎరువుల దుకాణాలలో ప్రత్యేక తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఇన్చార్జి వ్యవసాయ శాఖ అధికారి అజ్మీరా శ్రీనివాసరావు అన్నారు,ప్రభుత్వం సూచనల మేరకు జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం శుక్రవారం జిల్లాలోని అన్ని మండలాలలో ఉన్నటువంటి వ్యవసాయ ఫర్టిలైజర్స్ దుకాణాలలో వ్యవసాయ శాఖ అధికారులు,మండల విస్తరణ అధికారులు సంబంధిత సిబ్బంది అందరూ కలిసి ఎరువుల దుకాణాలను తనిఖీలు నిర్వహించారు, దుకాణాలలోని స్టాకును నిల్వ ఉన్న ప్రస్తుత స్టాకు వివరాలు ఆన్లైన్ రిజిస్టర్ గోడౌన్ లు క్రాస్ చెక్ చేశారు, రైతులకు అధిక ధరలకు విక్రయిస్తే సంబంధిత డీలర్లు పై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని,స్టాకు అందుబాటులో ఉన్న పంపిణీ అమ్మకాలు చేయకుంటే వారి యొక్క లైసెన్సులను రద్దు చేయడం జరుగుతుందని తెలిపారు,ప్రస్తుత సీజన్ అనుగుణంగా జిల్లాలో యూరియా అందుబాటులో ఉందని రైతులు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు,ఫర్టిలైజర్స్ దుకాణాల నుండి కొనుగోలు చేసిన యూరియా ఫెర్టిలైజర్స్ కి విత్తనాలకి ప్రతి బస్తా కి తప్పనిసరిగా బిల్లులు రసీదులు రైతులకు ఇవ్వాలని వారు కోరారు,కల్తీ విత్తనాలు ఎరువులు, విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని వారు అన్నారు,జిల్లాలో విస్తారంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో రైతులకు నాణ్యమైన మంచి విత్తనాలు ఇవ్వాలని కలెక్టర్ కోరారు,జిల్లావ్యాప్తంగా వివిధ ప్రాంతాలలో ఫర్టిలైజర్స్ షాపులలో తనిఖీలు నిర్వహిస్తున్న సిబ్బంది వివరాలు.

# లైసెన్సుడ్ సర్వేయర్ల పరీక్షలు





**• గ్రామ పరిపాలన అధికారుల పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు • లైసెన్సుడ్ సర్వేయర్ల పరీక్షలు,గ్రామ పరిపాలన అధికారుల పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలన్నారు, ...జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్**

**తొలి అక్షరం/మహబూబాబాద్ బ్యూరో జూలై 25:** శుక్రవారం జిల్లా కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, (రెవెన్యూ) కె.అనిల్ కుమార్ లతో కలిసి కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్, సమీక్ష సమావేశం నోడల్ అధికారులకు, అబ్జర్వరస్, చీఫ్ సూపరిడెంట్ లకు,ఇన్విజిలేటర్లకు శిక్షణ నిర్వహించారు, మాట్లాడుతూ ఈనెల 27 ఆదివారం రోజు లైసెన్సుడు సర్వేయర్ పరీక్షల నిర్వహణ కోసం అనంతరం రోడ్డు లోని తెలంగాణ మోడల్ స్కూల్ లో పరీక్షా కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని, (181) మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరవుతారని, ఉదయం 10 గంటల నుండి 1 వరకు, 2 నుండి 5 గంటల వరకు రెండు దఫాలుగా పరీక్షలు జరుగుతాయని తెలిపారు,పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో (జిపిఓ) గ్రామ పరిపాలన అధికారుల పరీక్షలు ఉదయం 10:00 నుండి 1 వరకు నిర్వహించడం జరుగుతుందని, (56) అభ్యర్థులు పరీక్షలకు హాజరవ్వడం జరుగుతుందని అన్నారు, ప్రభుత్వ నిబంధనల ప్రకారం పరీక్షల నిర్వహణ కోసం నోడల్ అధికారులు, అబ్జర్వర్లు, చీఫ్ సూపరిడెంట్లు, ఇన్విజిలేటర్లు, పరీక్షల నిర్వహణ నిమిత్తం నియమించడం జరిగిందని వారికి నిబంధన ప్రకారం శిక్షణ తర్ఫీదు ఇవ్వడం జరిగిందన్నారు,సంబంధిత పరీక్షా కేంద్రాలలో కావలసిన అన్ని మౌలిక వసతులు ఏర్పాట్లు సిద్ధం చేయాలని, భద్రతా చర్యలు తీసుకోవాలని సంబంధిత సిబ్బంది పోలీస్ అధికారులను ఆయన ఆదేశించారు ఏడి ల్యాండ్ సర్వే నరసింహ మూర్తి, జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ రవీందర్ రెడ్డి, ఎడిహెచ్ మరియన్న, వేముల సురేష్, కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, సంబంధిత పర్యవేక్షకులు తదితరులు పాల్గొన్నారు.

# ఢిల్లీలో భాగీదారి న్యాయ్ సమ్మేళన్'లో పాల్గొన్న షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్






**తొలి అక్షరం/షాద్ నగర్, జులై 25:** శుక్రవారం ఢిల్లీలోని తల్కటోరా స్టేడియంలో పార్టీ ఓబీసీ సెల్ నిర్వహించిన 'భాగీదారి న్యాయ్ సమ్మేళన్'లో షాద్ నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ పాల్గొన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ ఎంపీ, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ప్రసంగిస్తూ.. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలన్నింటిలో కుల గణన మరియు "జనాభా ఎక్స్-రే" నిర్వహణకు పార్టీ నిబద్ధతను ఆయన పునరుద్ఘాటించారు. మల్లికార్జున్ ఖర్గే మాట్లాడుతూ.. కుల ఆధారిత జనాభా గణనను మరియు రిజర్వేషన్లపై 50% పరిమితిని తొలగించాలని డిమాండ్ చేశారు. విద్యాపరంగా వెనుకబడిన వారికి రిజర్వేషన్లు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వం ను కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి మల్లు భట్టి విక్రమార్క,మంత్రులు పొన్నం ప్రభాకర్,కొండ సురేఖ, వాకిటి శ్రీహరి, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఎమ్మెల్యేలు ప్రకాష్ గౌడ్, రాజ్ ఠాకూర్, ఎంపీ మల్లు రవి, మాజీ ఎంపీ హనుమంత్ రావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రాయికల్ శ్రీనివాస్, అప్పరెడ్డిగూడ మాజి డిప్యూటీ సర్పంచ్ సీతారాం పాల్గొన్నారు.

# మీడియా ఎఫెక్ట్..

**• చౌదర్ గూడలో పర్మిషన్ లేని క్లినిక్లను సీజ్..! • షాద్ నగర్ డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ వి. విజయలక్ష్మి**



**తొలి అక్షరం/చౌదరి గూడెం , జులై 25:** రంగారెడ్డి జిల్లా చౌదరి గూడెం మండలంలోని ఓ ప్రైవేట్ క్లినిక్ నిబంధనలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న ఉదంతంపై గత రెండు మూడు రోజుల నుండి రాజ్ న్యూస్ తదితర సోషల్ మీడియా గ్రూపులలో మరియు గురువారం రోజు నమస్తే న్యూస్ పేపర్లో ప్రచురితమైన కథనానికి, రంగారెడ్డి జిల్లా డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ బి. వెంకటేశ్వరరావు స్పందించారు. ఆదేశానుసారం. శుక్రవారం షాద్ నగర్ డిప్యూటీ డిఎంఅండ్ హెచ్ఓ డాక్టర్ వి. విజయలక్ష్మి మరియు కొందుర్గు పి.హెచ్.సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అమృత జోసెఫ్ మరియు హెల్త్ సిబ్బంది వెళ్లి చౌదరి గూడెం మండలంలోని లక్ష్మీ ప్రసన్న క్లినిక్ మరియు రమ్య క్లినిక్ లో పర్మిషన్ లేకుండా క్లినిక్ ను నడిపిస్తున్న విషయం పరిశీలించి షాద్ నగర్ డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ వి. విజయలక్ష్మి క్లినిక్ ను సీజ్ చేయడం జరిగిందని తెలిపారు. ఆ క్లినిక్ యజమానులకు వారి యొక్క క్వాలిఫికేషన్ సర్టిఫికెట్ల సహాయముతో, క్లినిక్ యొక్క పర్మిషన్ కోసము రంగారెడ్డి జిల్లా డిఎం అండ్ హెచ్ ఆఫీసులో అప్లై చేసి పర్మిషన్ తీసుకుని క్లినిక్ ను ఓపెన్ చేసుకోవాల్సిందిగా డాక్టర్ విజయలక్ష్మి తెలియజేశారు. మరొకరు చంద్రకాంత్ అనే వ్యక్తి ఎలాంటి బోర్డు లేకుండా చికిత్స నిర్వహించడం గురించి తెలిసి అతని యొక్క కేంద్రాన్ని కూడా మూసి వేయడం జరిగిందనీ, ప్రథమ చికిత్స మాత్రమే చేస్తున్నానని అతను చెప్తే, ముందు బోర్డు రాసుకొని ప్రథమ చికిత్స నిర్వహించుకోవాల్సిందిగా తెలియజేయడం జరిగిందని డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ వి.విజయలక్ష్మి తెలియజేశారు. హెల్త్ ఎడ్యుకేటర్ జే శ్రీనివాసులు, పి హెచ్ ఎన్ లూయా, ఎం పి హెచ్ ఈ ఓ లు మున్వర్, శ్రీనివాసులు, మేల్ హెల్త్ అసిస్టెంట్ రాఘవులు మరియు అశ్వక్ పాల్గొన్నారు.